

గవర్నర్ ప్రత్యేక ప్రసంగంపై యనమల కీలక వ్యాఖ్యలు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



‘మంత్రిగా ఆయన చేసిందేమి లేదు’


ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 340 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 26-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### రథసప్తమిని రాష్ట్ర పండగగా చేయాలని కోరిన వెంటనే సీఎం చంద్రబాబు

# సానుకూలంగా స్పందించారు

### ఆదివారం.. రథసప్తమి రావడం అదృష్టం

భక్తులతో పూజలందుకుంటున్న ఏకైక సూర్య దేవాలయం.. అరసవల్లి అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు.

అరసవల్లిలో రెండు రోజులుగా రథసప్తమి వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయన్నారు.

ఆదివారం అరసవల్లిలో కొలువు తీరిన ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడిని మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు దర్శించుకుని.. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



భక్తులతో పూజలందుకుంటున్న ఏకైక సూర్య దేవాలయం.. అరసవల్లి అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. అరసవల్లిలో రెండు రోజులుగా రథసప్తమి వేడుకలు మిగతా 2లో

## అమ్మాయిలంటే పవర్, బాధ్యత కాదు



కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

బాలికలు కేవలం బాధ్యత మాత్రమే కాదని,వారు దేశ నిర్మాణంలో బలమైన శక్తి అని, మహిళలు భారతదేశ ప్రగతికి ముందుండి నడిపిస్తున్నారంటూ ఎక్స్‌లో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం జాతీయ బాలికా దినోత్సవం మిగతా 2లో

## ‘ఆనాడు మాపై విషం చిమ్మి.. ఇప్పుడు మీరు అదే చేస్తున్నారు కదా’

### నగరిలో చంద్రబాబు డబ్బా కొట్టుకున్నారు

ఇక్కడ అభివృద్ధి పనులన్నీ వైసీపీ హయాంలోనే జరిగాయని వ్యాఖ్య

చంద్రబాబు అబద్ధాలు వినలేక ప్రజలు దూరంగా ఉన్నారని ఎద్దేవా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ మహిళా నేత ఆర్‌కే రోజా మరోసారి ధ్వజమెత్తారు. భూముల రీసర్వే అంశానికి సంబంధించి ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నదేమిటో అంటూ నిలదీశారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ మహిళా నేత ఆర్‌కే రోజా మరోసారి ధ్వజమెత్తారు. భూముల రీసర్వే అంశానికి సంబంధించి ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నదేమిటో అంటూ నిలదీశారు. మిగతా 2లో

## ‘కూటమిని ప్రశ్నిస్తే కేసులు పెడతారా?’



- కూటమి ప్రభుత్వ అక్రమ అరెస్ట్‌లకు వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఒక్కరూ కూడా భయపడరని వైఎస్సార్‌సీపీ తెలిపారు.
- వైఎస్సార్‌సీపీ నేతలే కాకుండా వారి కుటుంబ సభ్యులపై కూడా అక్రమ కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.
- జోగి రమేష్ ఎంత ధైర్యంగా లోపలకు వెళ్ళారో.. అంతే ధైర్యంగా బయటకి వచ్చారని చెప్పుకొచ్చారు.

కూటమి ప్రభుత్వ అక్రమ అరెస్ట్‌లకు వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఒక్కరూ కూడా భయపడరని వైఎస్సార్‌సీపీ తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలే కాకుండా వారి కుటుంబ సభ్యులపై కూడా అక్రమ కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. మిగతా 2లో

## బిహార్, జమ్మూ కశ్మీర్‌ల మాదిరిగా ఏపీకీ కోరా



- బిహార్ జమ్మూ కశ్మీర్‌లో మాదిరిగా మరో ఎయిమ్స్ ను ఏపీకి మంజూరు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.
- వెనుబడిన రాష్ట్రాలైనందున బిహార్, జమ్మూ కశ్మీర్‌కు మరో ఎయిమ్స్‌ను కేటాయించామని, మరో ప్రత్యేక పథకం కింద ఏపీకి గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

బిహార్ జమ్మూ కశ్మీర్‌లో మాదిరిగా మరో ఎయిమ్స్ ను ఏపీకి మంజూరు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.మంగళగిరి ఎయిమ్స్‌లో నాడు జరిగిన 8వ వ్యవస్థాపక దినోత్సవంలో మిగతా 2లో

2029 నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకువస్తానని వెల్లడి

రాష్ట్రవ్యాప్త సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన

చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గాన్ని తన సొంత నియోజకవర్గమైన కుప్పం తరహాలో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలను తీసుకొచ్చి సాగు, తాగునీటి కష్టాలు తీర్చే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు.

స్థానిక యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా పరిశ్రమలను తీసుకొస్తామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు

నగరితో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, “నగరి తెలుగుదేశం పార్టీకి కంచుకోట.

నా మిత్రుడు, దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం తపించేవారు.

గడిచిన ఐదేళ్లలో ఇక్కడ అభివృద్ధి ఆగిపోయింది.

ఇప్పుడు మళ్లీ మంచి రోజులు ని మొదలయ్యాయి” అని వ్యాఖ్యానించారు.

పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన పీ4 (పేదరికంపై గెలుపు) కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను కూడా సీఎం సత్కరించారు.

### వలసలు నివారించేందుకు పరిశ్రమలు

# ఏర్పాటు చేస్తాం

### స్వచ్ఛాంధ్ర నినాదం ప్రజల జీవన విధానం కావాలి : సీఎం

### గాలి ముద్దు కృష్ణమ చివరి శ్వాస వరకూ ఆదర్శంగా పని చేశారు

### నా మిత్రుడు అనునిత్యం నగరి కోసం తపించేవారు: సీఎం చంద్రబాబు

### కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గాన్ని తన సొంత నియోజకవర్గమైన కుప్పం తరహాలో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. 2029 ఎన్నికల నాటికి నగరికి మిగతా 2లో



### ఇదొక భారీ విజయం.. భారత్ పై 25 శాతం పన్ను తగ్గొచ్చు



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్ పై అమెరికా అదనపు పన్ను విధించిన విషయం తెలిసిందే.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్ పై అమెరికా అదనపు పన్ను విధించిన విషయం తెలిసిందే. ఈ పన్ను నుంచి త్వరలోనే భారత్ కు మిగతా 2లో

## యూనస్ ప్రభుత్వాన్ని కూలదోయండి

బంగ్లాదేశ్ ప్రజలకు షేక్ హసీనా పిలుపు

బంగ్లాదేశ్ ఎన్నికల వేళ ఆ దేశ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా ప్రజలకు సంచలన పిలుపునిచ్చారు.



బంగ్లాదేశ్ ఎన్నికల వేళ ఆ దేశ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా మిగతా 2లో

### అఫ్గాన్ యుద్ధంపై ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

అఫ్ఘానిస్థాన్ యుద్ధంలో అమెరికా మినహా ఇతర నాటో దేశాల సైనికులు సమర్థవంతంగా పోరాడలేదంటూ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో పెను దుమారాన్ని రేపుతున్నాయి.



అఫ్ఘానిస్థాన్ యుద్ధంలో అమెరికా మినహా ఇతర నాటో దేశాల సైనికులు సమర్థవంతంగా పోరాడలేదంటూ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మిగతా 2లో

## వేల కోట్ల భూములను దోచిపెడుతున్నారు : అమర్నాథ్



- ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా జరగడం లేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధ్వజమెత్తారు.
- రాష్ట్రంలో అత్యంత విలువైన భూములు విశాఖలో ఉండగా ఆ ప్రాంతానికి చెందిన 57 ఎకరాల అత్యంత విలువైన భూములను ఉర్సా కంపెనీకి ప్రభుత్వం దారదత్తం చేసిందన్నారు. మిగతా 2లో

బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉంది: కందుల దుర్గేశ్

బాలికల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్న కందుల దుర్గేశ్

వారి భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరిక

విశాఖ ఉత్సవ్‌లో భాగంగా రుషికొండ బీచ్ వద్ద పర్యాటకులకు అద్భుత అనుభూతిని అందించే హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించారు.

కందుల దుర్గేష్ హెలికాప్టర్ రైడ్ ప్రారంభించి, అందులో ప్రయాణించి సందడి చేశారు.

‘సిటీ ఆఫ్ డెస్టినీ’ విశాఖపట్నం సముద్రతీరాలు, కొండలు, నగర సౌందర్యాన్ని ఆకాశ మార్గం నుంచి వీక్షించే ఈ అవకాశం ప్రతి సందర్శకుడికి ఒక మరపురాని అనుభవం అవుతుందన్నారు.

### అతిపెద్ద బీచ్ ఫెస్టివల్.. విశాఖ ఉత్సవ్‌లో

# హెలికాప్టర్ రైడ్ ప్రారంభం.

### అట్టహాసంగా విశాఖ ఉత్సవ్ ప్రారంభం

### ఆర్కే బీచ్ రోడ్డులో కార్నివాల్

### రుషికొండలో హెలీ టూరిజం

### వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాలి




విశాఖ ఉత్సవ్‌కు విచ్చేసే సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో హెలికాప్టర్ రైడ్‌తో పాటు పారామోటరింగ్, స్కూబా డైవింగ్, పారా సెయిలింగ్, కయాకింగ్ వంటి అడ్వెంచర్ సేవలను వినియోగించుకుని విశాఖ అందాలను ఆస్వాదించాలని మంత్రి కోరారు.

విశాఖ ఉత్సవ్‌లో భాగంగా రుషికొండ బీచ్ వద్ద పర్యాటకులకు అద్భుత అనుభూతిని అందించే హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ హెలికాప్టర్ రైడ్ ప్రారంభించి, అందులో ప్రయాణించి సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ‘సిటీ ఆఫ్ డెస్టినీ’ విశాఖపట్నం సముద్రతీరాలు, మిగతా 2లో

## అమరావతి ఒక నమ్మకం



- అమరావతి కేవలం నిర్మాణం కాదని, అదొక నమ్మకమని చెప్పిన లోకేశ్
- అమరావతిపై గ్రౌండ్ రిపోర్ట్ ప్రసారం చేసిన సీఎన్ఎన్‌కు ప్రశంసలు
- అన్ని కోణాలను చూపించారంటూ జర్నలిస్ట్ రోహిణి స్వామికి అభినందనలు
- రైతుల కష్టాలు, గృహ సముదాయాలను కథనంలో చూపించారని వెల్లడి

రాష్ట్ర రాజధాని అమరావతి కేవలం ఓ నిర్మాణ గాథ కాదని, అదొక నమ్మకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మిగతా 2లో

## ఇదొక భారీ విజయం..
# భారత్ పై 25 శాతం పన్ను తగ్గొచ్చు

ఉపశమనం కలిగే అవకాశం ఉన్నట్లుగా అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హింటిచ్చారు.ప్రస్తుతం భారత్ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. గతంలో రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడంతో అదనంగా 25 శాతం టారిఫ్ విధించడంతో.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై 50 శాతం పన్నులు అమలవుతున్నాయి. ఇప్పుడు చమురు కొనుగోళ్లు తగ్గించుకోవడంతో..త్వరలోనే 25 శాతం పన్నులు తగ్గించే ఛాన్స్ ఉన్నట్లు స్కాట్ అభిప్రాయపడ్డారు. ఇదొక భారీ విజయమని పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న దేశాలపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో భారత్?పై మొత్తం 50 శాతం వరకు టారిఫ్?లు ఇప్పటికీ అమల్లో ఉన్నాయి. 2025 ఆగస్టులో ట్రంప్ భారత దిగుమతులపై టారిఫ్?లను రెట్టింపు చేసి 50 శాతానికి పెంచారు.

# యూనస్ ప్రభుత్వాన్ని కూలదోయండి

ప్రజలకు సంచలన పిలుపునిచ్చారు. ఆగస్టు 2024లో చెలరేగిన హింసాత్మక నిరసనల తర్వాత భారతదేశంలో తలదాచుకుంటున్న హసీనా శనివారం ఆడియో సందేశం ద్వారా..బంగ్లాదేశ్ ప్రస్తుతం "భీభత్స యుగం"లోకి ప్రవేశించిందని, దేశాన్ని కాపాడుకోవడానికి మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని "తోలుబొమ్మ ప్రభుత్వాన్ని" కూలదోయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.బంగ్లాదేశ్ ప్రస్తుతం మొహమ్మద్ యూనస్ ప్రభుత్వంలో వినాశకర స్థితిలో ఉందని, ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న దేశం ఇప్పుడు "మరణాల లోయ"గా మారిందని హసీనా ఆవేదన వ్యక్తం చేశారు. "హంతక ఫాసిస్ట్ యూనస్" తన స్వార్థం కోసం దేశ భూభాగాలను, వనరులను విదేశీ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆమె ఆరోపించారు. ప్రజాస్వామ్యం బహిష్కరణకు గురైందని, మానవ హక్కులు మంటగలిశాయని, మైనారిటీలు, మహిళలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆమె మండిపడ్డారు. ముఖ్యంగా అవామీ లీగ్ పార్టీ కార్యకలాపాల పై నిషేధం విధించడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు.బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12, 2026న జాతీయ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హసీనా ఐదు కీలక డిమాండ్లను ముందుకు తెచ్చారు.

## అఫ్గాన్ యుద్ధంపై ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

అంతర్జాతీయ స్థాయిలో పెను దుమారాన్ని రేపుతున్నాయి.మిత్రదేశాల సైనిక సామర్థ్యాన్ని తక్కువ చేస్తూ ఆయన చేసిన ఈ విమర్శలు ఇప్పుడు దౌత్యపరమైన వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా యుద్ధ భూమిలో అమెరికాతో భుజం భుజం కలిపి పోరాడిన దేశాలు ట్రంప్ వైఖరిపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు వాస్తవ దూరమని, క్షేత్రస్థాయిలో జరిగిన పోరాటాన్ని ట్రంప్ విస్మరించారని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ట్రంప్ వ్యాఖ్యలపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అత్యంత కఠినంగా స్పందించారు. ఈ మాటలు 'అవమానకరం మరియు దారుణం' అని ఆయన అభివర్ణించారు. దశాబ్ద కాలం పాటు సాగిన అఫ్గాన్ యుద్ధంలో బ్రిటన్ సైనికులు చూపిన తెగువను తక్కువ అంచనా వేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. తన దేశ సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం ఒక బాధ్యతాయుతమైన నాయకుడికి తగదని స్టార్మర్ హెచ్చరించారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు మిత్రదేశాల మధ్య ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన 457 మంది బ్రిటిష్ సైనికుల త్యాగాలను స్టార్మర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 'కూటమిని ప్రశ్నిస్తే కేసులు పెడతారా?'

జోగి రమేష్ ఎంత ధైర్యంగా లోపలకు వెళ్ళారో.. అంతే ధైర్యంగా బయటకి వచ్చారని చెప్పుకొచ్చారు.జైలు నుంచి విడుదలైన జోగి రమేష్‌ను ఆయన నివాసంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కలిశారు. అనంతరం దేవినేని అవినాష్? మాట్లాడుతూ..'కూటమి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక అంశాలపై ప్రశ్నించినందుకు జోగి రమేష్ అరెస్ట్ చేశారు.83 రోజులు జోగి రమేష్?, అతని సోదరుడిని జైలు పెట్టారు. జోగి రమేష్ కడిగిన ముత్యంలా వస్తారని ఆ రోజే చెప్పం. కోర్ట్ కూడా నమ్మింది బెయిల్ ఇచ్చింది. కూటమి అరెస్ట్ చేసి జైలు పాలు చేసిన కూటమి అన్యాయాన్ని జోగి ప్రశ్నిస్తున్నాడు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినా, జోగి రమేష్?ను అరెస్ట్ చేసినా ఎవరిని బయపెట్టలేరు. అరెస్టులకు ఏ ఒక్క వైఎస్సార్?సీపీ కార్యకర్త భయపడరు. వైఎస్? జగన్ నాయకత్వంలో మరింత చురుగ్గా పాల్గొంటారు. జోగి రమేష్ భార్య, కుమారులపై కక్ష పూరితంగా కేసులు పెట్టారు. వ్యక్తుల మీదనే కాకుండా కుటుంబంపైన కేసులు పెడుతున్నారు. 2029లో జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మా నాయకులను ఇబ్బంది పెట్టిన వాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.

## బిహార్, జమ్మూ కశ్మీర్ మాదిరిగా ఏపీకీ కోరా

ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వెనుబడిన రాష్ట్రాలైనందున బిహార్, జమ్మూ కశ్మీర్‌కు మరో ఎయిమ్స్?ను కేటాయించామని, మరో ప్రత్యేక పథకం కింద ఏపీకి గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. "పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను నడపడం అందరికీ ఆమోదయోగ్యం. దురుద్దేశంతో దీనిపై విషప్రచారం చేస్తున్నారు.దీన్ని విద్యార్థులు గమనించాలి. సిఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలవల్ల గడచిన 19 నెలల్లో ప్రభుత్వాసుపత్రుల్లో ఓపీ, ఐపీ, ల్యాబ్ టెస్టులు పెరిగాయి. జీవితంలో వినోదం భాగమే కానీ, వినోదమే జీవితం కాదని విద్యార్థులు తెలుసుకోవాలి. ఎయిమ్స్‌కు ఇవ్వాల్సిన 10 ఎకరాలను త్వరలోనే కేటాయిస్తామన్నారు. గత ప్రభుత్వం ఎయిమ్స్?కు కనీస నీటి సదుపాయాన్ని కల్పించలేకపోయింది." అని సత్యకుమార్ కుమార్ విమర్శించారు.

# అమ్మాయిలంటే పవర్, బాధ్యత కాదు

సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు కేవలం బాధ్యత మాత్రమే కాదని,వారు దేశ నిర్మాణంలో బలమైన శక్తి అని, మహిళలు భారతదేశ ప్రగతికి ముందుండి నడిపిస్తున్నారంటూ ఎక్స్‌లో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు.అందరికీ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన హోంమంత్రి బాలికలు కేవలం మన బాధ్యతలు మాత్రమే కాదు, వారు అపారమైన శక్తి అన్నారు. రాణి లక్ష్మీబాయి, రాణి వేలు నాచియార్, మూలా గభారు , ప్రీతిలత వాడేదార్ వంటి వారు ప్రతి భారతీయుడి హృదయాన్ని గర్వంతో ,స్ఫూర్తితో నింపుతారు." అని ట్వీట్? చేశారు.

## వేల కోట్ల భూములను దోచిపెడుతున్నారు : అమర్నాథ్

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా జరగడం లేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అత్యంత విలువైన భూములు విశాఖలో ఉండగా ఆ ప్రాంతానికి చెందిన 57 ఎకరాల అత్యంత విలువైన భూములను ఉర్సా కంపెనీకి ప్రభుత్వం దారదత్తం చేసిందన్నారు. ఎన్నికల ముందు భూములు కాపాడతామని అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు భూములు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఆయన విశాఖ నుంచి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విశాఖపట్నంలో రూ. 5వేల కోట్ల విలువైన భూమి అక్కడి గీతం సంస్థ ఆధీనంలో ఉందన్నారు. .

# అమరావతి ఒక నమ్మకం

అమరావతిపై ప్రముఖ జాతీయ మీడియా సంస్థ సీఎన్ఎన్-న్యూస్18 ప్రసారం చేసిన ప్రత్యేక కథనాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. కృష్ణా నది ఒడ్డున సుస్థిరమైన, ప్రజాకేంద్రీకృత, పచ్చని, ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేది తమ దార్శనికత అని లోకేశ్ పేర్కొన్నారు.అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, అలాగే ఈ ప్రాంత రైతుల కలలకు ప్రతిరూపమని ఆయన అభివర్ణించారు. అమరావతికి సంబంధించిన అన్ని కోణాలను తమ గ్రౌండ్ రిపోర్ట్ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తెచ్చినందుకు సీఎన్ఎన్-న్యూస్18 బృందానికి, జర్నలిస్ట్ రోహిణి స్వామికి లోకేశ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కథనంలో రాజధాని కోసం రైతులు పడిన కష్టాలను, వారి పోరాటాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారని ఆయన అన్నారు.

## గవర్నర్ ప్రత్యేక ప్రసంగంపై యనమల కీలక వ్యాఖ్యలు

గవర్నర్ ప్రసంగం, రాజ్యాంగపరమైన అంశాలపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రకారం శాసనసభలో గవర్నర్ ప్రత్యేక ప్రసంగం అనేది ఒక తప్పనిసరి ప్రక్రియ అని అన్నారు.ఇది ప్రభుత్వ విధాన ప్రకటనగా నిలుస్తుందని యనమల పేర్కొన్నారు. రాబోయే ఏడాదిలో ప్రభుత్వం చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఈ ప్రసంగం ద్వారానే సభ్యులకు వివరిస్తారని స్పష్టం చేశారు. ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పంపిన తుది ప్రతికి అనుగుణంగా గవర్నర్లు ప్రసంగించకపోవడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన గుర్తుచేశారు.

## 'మంత్రిగా ఆయన చేసిందేమి లేదు'

స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి పద్మావతి కన్వెన్షన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరిపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఘన్‌పూర్ గడ్డ 2001 నుంచి కష్టకాలంలోనూ అధినేత కేసీఆర్ పిలుపుకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. నీళ్లు, అభివృద్ధి నేనే చేశానంటూ చెప్పుకోవడం అబద్ధమని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు శంకుస్థాపన చంద్రబాబు నాయుడు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, 2014-2023 మధ్య కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్లు, చెరువులు, కాలువలు నిర్మించి ఈ ప్రాంతానికి నీరు అందించిందని స్పష్టం చేశారు.

# వలసలు నివారించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

కృష్ణా జలాలను తీసుకొచ్చి సాగు, తాగునీటి కష్టాలు తీర్చే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా పరిశ్రమలను తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. నగరిలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు.నగరితో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, "నగరి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. నా మిత్రుడు, దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం తపించేవారు. గడిచిన ఐదేళ్లలో ఇక్కడ అభివృద్ధి ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ మంచి రోజులు మొదలయ్యాయి" అని వ్యాఖ్యానించారు. పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన పీ4 (పేదరికంపై గెలుపు) కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను కూడా సీఎం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ నాయుడు, ఎంపీ డి.ప్రసాదరావు తదితర నేతలు, అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం రూపొందించిన 'స్వచ్ఛ రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన మెప్మా, డ్వాక్రా మహిళల ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి వారిని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ పలువురిని సన్మానించారు."స్వచ్ఛాంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది మనందరి జీవన విధానం కావాలి. ఏడాది క్రితం ఒక ఉద్యమంలా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రతి నెలా మూడో శనివారం నేతలు, అధికారులు పాల్గొంటున్నారు. ప్రజలంతా భాగస్వాములైతేనే దీని లక్ష్యం నెరవేరుతుంది" అని పిలుపునిచ్చారు. సమైక్యాంధ్రలో సీఎంగా ఉన్నప్పుడు తాను ప్రారంభించిన జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారుదివంగత నేత, మాజీ ఎమ్మెల్యే గాలి ముద్దుకృష్ణమనాయుడు చివరి శ్వాస వదిలే వరకూ ఆదర్శంగా పని చేశారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.చిత్తూరు జిల్లా నగరి లో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గాలి ముద్దు కృష్ణమ నాయుడు చేసిన సేవలను గుర్తు చేశారు. ముద్దు కృష్ణమనాయుడిని స్ఫూర్తిగా తీసుకుని ఆయన కుమారుడు భాను మరింత మెరుగ్గా సేవలందించాలని సూచించారు. గాలి భాను సమర్థవంతంగా పని చేస్తారని తాను విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. పోయిన ఏడాదిలో ప్రారంభించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా సాగుతోందన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం కాదని, ప్రజల జీవన విధానం కావాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.స్వచ్ఛాంధ్ర నినాదం ప్రజల జీవన విధానం కావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. చిత్తూరు జిల్లాలోని నగరిలో ఉన్న శాప్స్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో జరుగుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సీఎం ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఒక కొత్త థీమ్ తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేస్తున్నాం అన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛతను బాధ్యతగా భావించాలన్నారు. కాలుష్య నివారణలో భాగస్వాములు కావాలన్నారు. ప్రజలను వివిధ కార్యక్రమాల ద్వారా చైతన్యపరుస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సూపర్ హిట్ చేశామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంత మందికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.15వేలు ఇచ్చామన్నారు. చెప్పినట్లుగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామన్నారు.పాలకులు స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాని సీఎం చంద్రబాబు తెలియజేశారు. సింగపూర్ లో రోడ్లు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. వారి ఆలోచనలు కూడా స్వచ్ఛంగానే ఉంటాయని పేర్కొన్నారు. సింగపూర్ స్ఫూర్తితో గతంలో జన్మభూమి కార్యక్రమం మొదలుపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఐదేళ్లలో ఏపీని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేస్తామని సీఎం కుండ బద్దలుకొట్టారు. రానున్న నాలుగేళ్లలో 26వేల కిలోమీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.గత ప్రభుత్వం 105 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వదిలిపోయిందన్నారు. తాము వచ్చిన ఏడాదిన్నరలోనే లెగసీ వేస్ట్ ని పూర్తిగా తొలగించామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్నామని తెలిపారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్స్ ఏర్పాటు చేశామన్నారు. డ్వాక్రా సంఘాలు తయారు చేసిన కంపోస్ట్ ను రైతులకు సరఫరా చేస్తున్నామని చెప్పారు. చెత్త నుంచి సంపద సృష్టించి చూపిస్తున్నామని ప్రకటించారు.ఇప్పటికే చాలా మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ ను నిషేధించామన్నారు. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. 2018లోనే రాష్ట్రాన్ని ఓడీఎఫ్ తయారు చేశామని, ప్రస్తుతం ఓడీఎఫ్ ప్లస్ వైపు ప్రయాణిస్తున్నాం అన్నారు. విద్యార్థుల పరిశుభ్రత కోసం స్కూల్స్ లో ముస్తాబు కార్యక్రమం తీసుకొచ్చామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే పరిశుభ్రత నేర్పాలన్నారు.ఏపీ మాజీ మంత్రి పరిటాల రవీంద్ర మరణించి నేటికి రెండు దశాబ్దాలు గడిచింది. ఆయన 21వ వర్ధంతిని పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు.ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో పరిటాల రవీంద్రతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరిటాల పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేశారని సీఎం అన్నారు. ఆయన భౌతికంగా మాత్రమే దూరమయ్యారని పేర్కొన్నారు. కానీ పేదల సంక్షేమం కోసం రవీంద్ర చేసిన పోరాటాలు ఎప్పటికీ గుర్తుంటాయని తెలిపారు.పరిటాల రవీంద్ర అనే పేరు ఏపీ రాజకీయాల్లో ఒక సంచలనం మాత్రమే కాదు ప్రజాదరణ కలిగిన నాయకుడికి నిలువెత్తు రూపం అని ఆయన అభిమానులు చెబుతారు. ఫ్యాక్షన్ రాజకీయాలను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అదే సమయంలో పేదల సంక్షేమానికి కూడా అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి ఇంట బిడ్డగా మెలిగారు. అందుకే పరిటాల రవీంద్ర అనే పేరు వింటే అనంతపురం జిల్లాలోని పెనుకొండ ప్రజల్లో తెలియని భావోద్వేగం ఉప్పొంగుతుంది. రాయలసీమ ప్రాంతంలోని భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పరిటాల రవీంద్ర.. వందలాది ఎకరాల భూమిని పేదలకు, దళితులకు పంచడంలో కీలక పాత్రను పోషించారు. బలహీనవర్గాలైన బోయ, కురుబ, ఈడిగ కులాలకు అండగా నిలిచి ఆయా కులాల వారికి సామాజిక భద్రతను కల్పించేందుకు శ్రమించారు. అందుకే ఆయనను పేదల పెన్నిధిగా పిలుచుకుంటారు. విద్య, వైద్యం తన ప్రజలకు కల్పించడానికి నిరంతరం కృషి చేశారు. ఆయన మరణానంతరం కూడా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.పరిటాల రవీంద్ర ప్రజాప్రతినిధిగా అనంతపురం జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆ నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కమ్యూనిస్టు నేపథ్యం కలిగిన నాయకుడైనప్పటికీ టీడీపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. రాష్ట్ర కేబినెట్ మంత్రిగా సేవలందించారు.సింగరేణి టెండర్లపై వస్తున్న ఆరోపణలను ఎదుర్కోవడానికి సిద్ధమని, 2014 నుంచి నిర్వహించిన టెండర్లపై విచారణ చేయిద్దామని హరీశ్ రావుకు సవాల్ విసిరారు. టెండర్లపై సమగ్ర విచారణ కావాలంటే హరీశ్ రావు తనకే నేరుగా లేఖ రాయవచ్చని ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా నుంచి రాగానే విచారణ కోరుతామని స్పష్టం చేశారు.

# అతిపెద్ద బీచ్ ఫెస్టివల్.. విశాఖ ఉత్సవ్‌లో హెలికాప్టర్ రైడ్ ప్రారంభం.

కొండలు, నగర సౌందర్యాన్ని ఆకాశ మార్గం నుంచి వీక్షించే ఈ అవకాశం ప్రతి సందర్శకుడికి ఒక మరపురాని అనుభవం అవుతుందన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్ తదితరులతో కలిసి హెలికాప్టర్ రైడ్‌లో ప్రయాణించి నగర అందాలను తిలకించామని తెలిపారు.ఏపీ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా విశాఖ ఉత్సవ్‌ను దేశంలోనే అతిపెద్ద బీచ్ ఫెస్టివల్‌గా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. విశాఖ ఉత్సవ్‌కు విచ్చేసే సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో హెలికాప్టర్ రైడ్‌తో పాటు పారామోటరింగ్, స్కూబా డైవింగ్, పారా సెయిలింగ్, కయాకింగ్ వంటి అడ్వెంచర్ సేవలను వినియోగించుకుని విశాఖ అందాలను ఆస్వాదించాలని మంత్రి కోరారు. సమాజంలో బాలికల భద్రత, వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ బాలికా దినోత్సవం' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడపిల్లలను కేవలం కాపాడుకోవడమే కాదు, వారిని ఉన్నత విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులు, సమాజం అందరిపైనా ఉందన్నారు.బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు వంటి వాటికి గురికాకుండా కాపాడటం అత్యంత కీలకమని చెప్పారు. బాలికల హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు మాత్రమే కాదు... అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా భాగస్వాములేనని మంత్రి గుర్తు చేశారు. బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించారు. విశాఖ ఉత్సవ్ శనివారం సాయంత్రం సాగర తీరాన అట్టహాసంగా ప్రారంభమైంది. తొలుత ఆర్కే బీచ్? రోడ్డులోని ఆక్వా స్పోర్ట్స్? కాంప్లెక్స్? నుంచి కాళీమాత ఆలయం వరకూ వివిధ జానపద కళారూపాలతో కార్నివాల్? నిర్వహించారు. వాటితో పాటే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు... అందరూ కలసి నడుచుకుంటూ బీచ్?లో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక వద్దకు చేరుకున్నారు. వేదికపై సుమారు 42 అడుగులు వెడల్పున ఏర్పాటు చేసిన ఎల్?సీడీ స్క్రీన్? విశేషంగా ఆకట్టుకుంది. రామకృష్ణా బీచ్?లో ఉత్సవ వాతావరణం అలుముకుంది. జిల్లా ఇన్?చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి వేదికపై నుంచి 'విశాఖ ఉత్సవాలు ప్రారంభం' అని ప్రకటించిన తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. గాయని సునీత తన పాటలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్? మాట్లాడుతూ, 'విశాఖపట్నం పర్యాటక రాజధానిగా వర్ధిల్లుతుంది. బిగ్గెస్ట్? బీచ్? ఫెస్టివల్?గా నిర్వహిస్తున్న ఈ ఉత్సవానికి ప్రజలు కుటుంబాలతో సహా వచ్చి విజయవంతం చేయాలి' అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, మేయర్? పీలా శ్రీనివాసరావు, ఏపీటీడీసీ చైర్మన్? నూకసాని బాలాజీ, పర్యాటకాభివృద్ధి సంస్థ స్పెషల్ సెక్రటరీ అజయ్‌జైన్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు. శనివారం మధ్యాహ్నం రుషికొండ బీచ్?లో మంత్రి కందుల దుర్గేశ్ హెలీ టూరిజాన్ని ప్రారంభించారు. రుషికొండను అడ్వంచర్? స్పోర్ట్స్? కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలోనే పట్టపగలు కొందరు కాంగ్రెస్ గుండాలు తాగొచ్చి వీధిరౌడీల్లా వ్యవహరించడం తెలంగాణలో దిగజారిన శాంతిభద్రతలకు అద్దంపడుతోందని మండిపడ్డారు. ఈ మేరకు ఇవాళ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేసిన కేటీఆర్.. అధికారికంగా జరిగే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల వద్ద కూడా "డ్రంక్ అండ్ డ్రైవ్" టెస్టులు పెట్టాల్సిన దుస్థితి తెలంగాణలో నెలకొని ఉందన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా నేరాలను పెంచి పోషించేలా ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలోనే క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ ను తీవ్రంగా దెబ్బతీసే సంఘటనలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ పార్టీతోపాటు తెలంగాణ సమాజం కూడా ఈ గడ్డపై ఇలాంటి ఫ్యాక్షన్ సంస్కృతిని ఎట్టిపరిస్థితుల్లో సహించదన్నారు.

## రథసప్తమిని రాష్ట్ర పండగగా చేయాలని కోరిన వెంటనే సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు

బ్రహ్మాండంగా జరుగుతున్నాయన్నారు. నభూతో న భవిష్యత్ అన్న విధంగా రథసప్తమి శోభాయాత్ర జరిగిందన్నారు. ఆదివారం అరసవల్లిలో కొలువు తీరిన ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడిని మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు దర్శించుకుని.. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారితోపాటు స్వామి వారిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హోమ్ మంత్రి అనిత దర్శించుకున్నారు.అరసవల్లి సూర్యనారాయణ స్వామి జయంతి ఉత్సవాలకు వారు అంకురార్పణ చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. రథసప్తమిని రాష్ట్ర పండగగా చేయాలని కోరిన వెంటనే సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారన్నారు. ఆ వెంటనే ఈ పండగను రాష్ట్ర పండగగా సీఎం చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. రథసప్తమి కోసం గత నెల రోజులుగా అద్భుత ఏర్పాట్లు చేశామని వివరించారు. ఆదివారం.. రథసప్తమి రావడం అదృష్టమని ఆయన అభివర్ణించారు.ఈ రోజు స్వామి వారి దర్శనం కోసం 2 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ప్రత్యేక దర్శనం కంటే.. సాధారణ భక్తులే త్వరగా దర్శనం చేసుకుంటారని వివరించారు. దేవాలయం వరకు వృద్ధుల కోసం ఉచిత బస్సులు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. అలాగే మజ్జిగ.. మంచి నీటిని అందించే సౌకర్యాన్ని భక్తులకు కల్పించామన్నారు.

రథసప్తమి ఉత్సవాలను వైభవంగా జరుపుతాం

సామాన్యమైన భక్తులకు వీలైనంత త్వరగా స్వామివారి దర్శనం కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ వెల్లడించారు. రథసప్తమి ఉత్సవాలను వైభవంగా జరుపుతామని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్వామి వారిని ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్, సినీ హీరో ఆది దర్శించుకున్నారు.

నిజరూప దర్శనంలో స్వామి వారు..

మరో వైపు రథసప్తమి సందర్భంగా అరసవల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇప్పటికే భక్తులతో క్యూ కాంప్లెక్స్?లు అన్ని కిక్కిరిసి పోయాయి. అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 వరకు స్వామి వారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు స్వామి వారి నిజరూప దర్శనంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఘట్టాన్ని పూర్తి చేశారు.వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలకు ఎంపికైన 61,000 మంది యువతకు ఆయన వర్చువల్ విధానంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తూ, అమృత కాలంలో దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, నూతన ఉద్యోగులు దేశ సేవలో అంకితభావంతో పని చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ పాలనలో సంస్కరణలు, పారదర్శకతపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. గత 5-7 ఏళ్లలో సామాన్య పౌరులుగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళినప్పుడు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అప్పట్లో మీరు ఎదుర్కొన్న అడ్డంకులు, గమనించిన లోపాలు ప్రస్తుతం మీ పాలనలో ప్రజలకు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత కొత్త ఉద్యోగులపైనే ఉందని ప్రధాని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో భాగమైన ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో చిన్నపాటి సంస్కరణలు తీసుకురావాలని ఆయన కోరారు.గతంలో మీరు అనుభవించిన ఇబ్బందులు మీ హయాంలో మరెవరికీ కలగకుండా చూడటమే మీ అసలైన విజయం" అని ప్రధాని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దడం పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, సులభంగా ప్రజలకు చేరవేసేందుకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షించారు.దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు.

# 'ఆనాడు మాపై విషం చిమ్మి.. ఇప్పుడు మీరు అదే చేస్తున్నారు కదా'

తమ ప్రభుత్వ హయాంలో జరిగిన సర్వేనే ఇప్పుడు మీరు చేయడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు తమపై విషం చిమ్మి.. ఇప్పుడు మీరు అదే చేస్తున్నారు కదా చంద్రబాబు అంటూ ఎద్దేవా చేశారు. చిత్తూరు జిల్లా నగరి వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి మాట్లాడిన ఆర్‌కే రోజా.. చంద్రబాబు పాలనంతా ఎగనామాలు, కోతలే అంటూ విమర్శించారు.'పాస్‌బుక్‌పై మీ ఫోటోలు ఎందుకు వేసుకుంటున్నారు. మీ పాలనంతా ఎగనామాలు.. కోతలుగానే ఉంది. 51 లక్షల మంది మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎగనామం పెట్టారు. చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. సిగ్గులేకుండా సూపర్-సూపర్ హిట్ అని ప్రచారం చేసుకోవడం నిజంగా సిగ్గుచేటు' అని మండిపడ్డారు. నగరి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే పనితీరు పూర్తిగా శూన్యమని మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు చేశారు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నగరిలో పర్యటించిన నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.నగరిలో కల్యాణమండపం, సబ్?స్టేషన్, పాలిటెక్నిక్ కళాశాల, పార్కు, షాదీ మహల్ వంటి అభివృద్ధి పనులన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని రోజా తెలిపారు. పేదలకు ఇళ్ల మంజూరు సహా అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వమే అందించిందని చెప్పారు. "నగరిలో సీఎం చంద్రబాబు డబ్బా కొట్టుకోవడం తప్ప నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర, అరాచక ఆంధ్రగా మార్చేశారు" అంటూ రోజా మండిపడ్డారు. చంద్రబాబు నాలుగుసార్లు సీఎం అయినా నగరికి ఏమీ చేయలేదని, గాలి ముద్దుకృష్ణమ నాయుడు చేసిన అభివృద్ధి కూడా శూన్యమేనని విమర్శించారు.వైసీపీ పాలనలో వందల కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. పవర్?లూమ్ కార్మికులకు జగన్ ఇచ్చిన సహాయాన్ని మించి, ఇంకెవరూ అంత సహాయం అందించలేదని అన్నారు. ఉచిత కరెంట్ ఇస్తామని జీవో ఇచ్చి చంద్రబాబు కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. టెక్స్?టైల్ పార్క్ విషయంలో కూడా మాట తప్పారని అన్నారు.నగరి ఆసుపత్రి పర్యటనకు సీఎం వెళ్లకపోవడం వెనుక అది జగన్ హయాంలో నిర్మించిందేనన్న భయమే కారణమని రోజా వ్యాఖ్యానించారు. ఏ అభివృద్ధి చేయని ఎమ్మెల్యే భాను ప్రకాశ్ ను కూడా బాగా పనిచేశారని పొగడడం విడ్డూరమని అన్నారు. చెరుకు రైతులు, మామిడి రైతులను చంద్రబాబు సర్వనాశనం చేశారని ఆరోపిస్తూ... నగరి ప్రజలు సీఎం అబద్ధాలు వినలేకనే దూరంగా ఉన్నారని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఉండేందుకు 107 మెగావాట్లకు సింగిల్ టెండర్ పిలిచారు. సైట్ విజిట్ సరిటిఫికెట్ నిబంధన అడ్డుపెట్టి రూ.250 కోట్లు అదనంగా చెల్లించేలా తమకు అనుకూలంగా ఉండే గిల్టీ పవర్ లిమిటెడ్ అనే సంస్థకు కట్టబెట్టారు. ఒక్కో మెగావాట్?కు రూ. 3 కోట్ల నుంచి రూ.3.10 కోట్ల వ్యయం అయ్యే వాటిని మెగావాట్‌కు అదనంగా రెండు కోట్లు చెల్లిస్తున్నారు'అని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు.'సింగరేణి భూముల్లో ఏర్పాటయ్యే ఈ సోలార్ పవర్ ప్లాంట్లకు ఒక్కో మెగావాట్‌కు రూ.5.4 కోట్లు సింగరేణి సంస్థ.. సదరు కాంట్రాక్టర్ కు చెల్లిస్తుంది. రామగుండం కేంద్రంగా కుంభకోణం జరిగింది. 67 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటుకు సంబంధించిన మరో కుంభకోణంలో రూ.480 కోట్లకు అనుకూలమైన వారికి టెండరు కట్టబెట్టారు. రెండు కుంభకోణాల్లోనూ రూ.250 కోట్ల చొప్పున మొత్తం రూ.500 కోట్లు చేతులు మారాయి. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగే సమీక్ష సమావేశంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఈ టెండర్ల బాగోతంపై విచారణ జరపాలి'అని శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు కోరారు.'సింగరేణిలో పేలుళ్ల కోసం వాడే జిలెటిన్ స్టిక్స్‌ను 30 శాతం అదనపు రేట్లకు కొనాలని కొందరు ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తెస్తే నిరాకరించిన సంస్థ డైరెక్టర్ జీవీ రెడ్డి రాజీనామా చేయగా, మరో డైరక్టర్ వీకే శ్రీనివాస్‌ను జీఎం హోదాలో వెనక్కి పంపారు. నైనీ బొగ్గు గని తరహాలోనే ప్రకాశం ఖనిలోనూ రూ.1,044 కోట్ల విలువ చేసే టెండర్‌ను సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పిలిచారు. సైట్ విజిట్ విధానం తప్పు అని భావిస్తే ఈ టెండర్‌ను వెంటనే రద్దు చేయాలి.శ్రీరాంపూర్‌లో ఓబీ తొలగింపు పని కోసం రూ.600 కోట్లతో టెండర్ పిలించారు. టెక్నికల్ బిడ్‌ను తెరిచినా ఫైనాన్షియల్ బిడ్ ఓపెనింగ్ కు తేదీలు ఇచ్చి మరీ ఏడుమార్లు వాయిదా వేశారు. హైదరాబాద్ హోటళ్లలో సీఎం బావమరిది సృజన్‌రెడ్డి చేస్తున్న సెటిల్‌మెంట్లు కుదరకపోవడంతోనే ఇది వాయిదా పడుతోంది. జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు అక్రమాలను కూడా త్వరలో బయటపెడతాం'అని హరీశ్?రావు ప్రకటించారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై విచారణ చేయించాలంటూ కిషన్‌రెడ్డికి రాసిన ఐదు పేజీల లేఖను హరీశ్‌రావు ఈ సందర్భంగా విడుదల చేశారు. సింగరేణి సంస్థ సీఎంరేవంత్‌రెడ్డి బావ మరిది సృజన్‌రెడ్డికి సిరుల గనిగా మారిందని హరీశ్‌రావు ఆరోపించారు. తన సోదరుడి కంపెనీకి సైట్ విజిట్ సర్టిఫికెట్? ఇవ్వడం లేదని అధికారులకు ఓ మంత్రి లేఖ రాశాడన్నారు.

అఖండ భూమి
సోమవారం 26-01-2026

## అశ్వమిత్ గౌతమ్ పై అక్రమ కేసులు రద్దు చేయాలి



**బెల్లంపల్లి జనవరి25(అఖండ భూమి న్యూస్):** సమాజంలోని అక్రమాలపై ప్రశ్నిస్తున్న 14 ఏళ్ల దళిత బాలుడు అశ్వమిత్ గౌతమ్ పై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని,ఈ సందర్బగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా బానేష్ మాట్లాడుతూ... దేశంలో జరుగుతున్న అన్యాయాలు,పాలకూల అవినీతి,ప్రజా సమస్యలపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్న మైనర్ బాలుడు అశ్వమిత్ గౌతమ్ ను చూసి యుపి ప్రభుత్వం బెంబేలెత్తు తొందని మైనర్ అని కూడా చూడకుండా లక్నోలు లక్నో లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సెక్షన్ 151.కింద అరెస్టు చేయడం అత్యంత దారుణమని ఆటపాటలతో గడపాల్సిన వయసులో సమాజం పట్ల బాధ్యతతో కార్పొరేట్లకు దోచి పెడు తున్న ప్రజా సంపద పేదల భూముల అక్రమణలు,నిరుద్యోగం,మహిళలపై అఘా యిత్యాల వంటి అంశాలపై అశ్వమిత్ గౌతమ్ ఎంతో పరిణతీతో ప్రశ్నిస్తున్నాడని ఈదేశం అందరిదే మేల్కొనండి"అనే పిలుపునివ్వడం వాక్ స్వాతంత్రాన్ని కాపాడుకోవాలని కోరడం అక్షర సత్యమని ప్రశ్నించే గొంతు కలను నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని,అశ్వమిత్ గౌతమ్ పై పెట్టిన కేసులను ప్రజాస్వామ్య విరుద్ధమని, అశ్వమిత్ గౌతమ్ పై పెట్టిన కేసులను ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు...

## కామారెడ్డిలో బీటీ రోడ్ల పనులను ప్రారంభించిన షబ్బీర్ అలీ..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో బీటీ రోడ్ల పనులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం ప్రారంభించారు. కామారెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. కామారెడ్డి పట్టణం మున్సిపాలిటీ నీ కార్పొరేషన్ కు దీటుగా అభివృద్ధిలో పరుగులు తీయించడమే తన లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కామారెడ్డి ప్రజలు ఈ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటిపై కాంగ్రెస్ విధంగా సహకరించాలని కోరారు. కామారెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, దశలవారీగా కామారెడ్డి రాష్ట్రంలో మోడల్ కామారెడ్డిగా ఏర్పాటు చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రజలు సహకరించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఓటర్ దినోత్సవ సందర్భంగా ర్యాలీ..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్);** జాతీయ ఓటర్ దినోత్సవం 2026 సందర్భంగా నిజాం సాగర్ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు ర్యాలీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి, ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. నూతన హోటల్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఓటు మంచి ప్రతినిధిని అవసరం , మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తహసిల్దార్ కామర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ , ఆర్కే కాలేజీ, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్ , ఎన్సీసీ క్యాడెట్లు, పిడి మెప్మా , ఐకెపి మహిళలు, బీ.ఎల్.ఓ.లు, వివిధ విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి....



**భువనగిరి జనవరి 25. (అఖండభూమి న్యూస్):** త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో నిరంతరం ప్రజల కోసం నిలబడి, ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించే సిపిఐ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జూనాల దామోదర్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల 11వ వార్డు శాఖ సమావేశం గుడ్డబోయిన స్వామి అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపాలిటీలలో త్రాగునీరు, మురుగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వంటి మౌలిక సమస్యల పరిష్కారంలో ప్రజల పక్షాన నిలబడి, రాజీలేని పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. మున్సిపాలిటీలలో నిజమైన ప్రజాపాలన అందించేందుకు సిపిఐ పార్టీ అభ్యర్థులు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించి, ప్రజల గొంతు మున్సిపాలిటీలలో వినిపించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గోద శ్రీరాములు, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, పట్టణ కార్యదర్శి చింతల పెంటయ్య, నాయకులు బద్దం వెంకటరెడ్డి, దాసరి మారయ్య, ఎస్కే షర్ఫోద్దీన్, కడారి మల్లేశం, పెద్ద మల్లేష్, దాసరి యాదగిరి, కిష్టయ్య, యాదగిరి, ఆస్కాని మోహన్, ఏదునూరి శంకర్, తదితరులు పాల్గొన్నారు....

## పులి గాడిలో దూడ మృతి...

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల....





**యాదగిరిగుట్ట జనవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని రాళ్ల జనగాం గ్రామ పరిధిలోని వ్యవసాయ బావి వద్ద పులి సంచారం కలకలం రేపింది. ఈ ఘటనలో పులి దాడి చేసి ఓ దూడను చంపి రక్తం పీల్చివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి, పరిస్థితిని అధికారుల ద్వారా సమీక్షించారు. అనంతరం బాధిత రైతును ఎమ్మెల్యే ఓదార్చి, ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాప్ కెమెరాల సహాయంతో, డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు, పశువులను రాత్రి వేళల్లో సురక్షిత ప్రాంతంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చీకటి పడే లోపు గ్రామంలోకి రైతులు చేరుకోవాలని చెప్పారు. పులి సంచారం నేపథ్యంలో గ్రామంలో భయాందోళనలు నెలకొనగా, అటవీ శాఖ చర్యలు తీసుకోని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పులి దాడిలో ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.....

## ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం సురాపానకం

ప్రభుత్వ విప్ బీర్ల వెల్లడి....



**యాదగిరిగుట్ట జనవరి 25. (అఖండభూమి న్యూస్):** ప్రకృతి అందించిన గొప్ప వరము సురపానకం (తాటికల్లు) అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని దాతర్ పల్లి గ్రామంలో కల్లుగీత కార్మికులు తాటి చెట్ల వద్దకు కళ్ళు సేకరణకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన రోడ్డు మరమ్మత్తులు చేయించారు. కల్లుగీతా కార్మికుల ఆహ్వానం మేరకు ఆదివారం నాడు తాటి వనంలో సురాపానకం (కల్లును) సేవించారు. అనంతరం కల్లుగీత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు....

# 26న దోమకొండలో మన సంస్కృతి, మేళా




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 26 (అఖండ భూమి న్యూస్);** మన సంస్కృతి మేళాలో భాగంగా సోమవారం దోమకొండ మండలం , పరిసర మండలాల రైతులకు అత్యంత అవసరమైన కార్యక్రమం. ఉచిత భూసార పరీక్షలు , దోమకొండ కోట నందు ప్రతి సంవత్సరం నిర్వహించే ద 26.01.2026 - గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే మన సంస్కృతి మేళా రైతులకు అనుకూలమైన , రైతులకు ఏదో రకంగా ఉపయోగపడే వ్యవసాయ పద్ధతులు ఆధునిక పద్ధతుల గురించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి ప్రదర్శించడం, హోగాన కల్పించడం జరుగుతుంది అని దోమకొండ ట్రస్ట్/లైఫ్ సంస్థ ప్రతినిధి జాలాది బాబ్జి తెలిపారు. అదే మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దోమకొండ ఫోర్ట్ ట్రస్ట్ , లైఫ్ ఎన్ జీవో సంయుక్తంగా రైతులకు ఎంతో అవసరమైన భూసార పరీక్షలు సెంట్ఇంటల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించడం జరుగుతుందనీ ఈ భూసార పరిక్షల వల్ల రైతులు పండించే భూమి యొక్క నాణ్యత, భూసార స్థితి, ఏ ఖనిజ లవణాలు తక్కువగా ఉన్నాయో, ఆ భూమికి అనుకూలమైన పంటలు ఏవో వంటి పూర్తి వివరాలను ఏ విధమైన ఖర్చు లేకుండా వివరంగా తెలియ చేయ బడతాయి. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ఈ జనవరి 26వ తేదీన నిర్వహించబడే రైతు మేళాను సందర్శించి మీకు అవసరమైన ఉచిత భూసార పరీక్షలను చేయించుకోవచ్చు అన్నారు.

భూసార పరీక్షకు మీరు చేయవలసిన పనులు :

1. మట్టి నమూనా సేకరణ: లి పొలంలో 2-3 చోట్ల నుండి 6-8 అంగుళాల లోతు నుండి మట్టి నమూనాలను సేకరించండి. నమూనాలను ఒక ప్లాస్టిక్ బకెట్లో వేసి కలపాలి.
2. నమూనా తయారీ: మట్టి నమూనాను ఎండలో ఆరబెట్టండి. పెద్ద రాళ్లు, గడ్డి తీసివేయండి. లి మట్టిని చిన్న ముక్కలుగా చేసి, ఒక ప్లాస్టిక్ బ్యాగ్?లో ప్యాక్ చేయండి.
3. 26.01.2026 ఉదయం 9 గంటలకు మీ మట్టి నమూనాను తీసుకొని వచ్చి, దోమకొండ కోట నందు భూ సార పరీక్షలు చేయించుకొని భూసార ఫలితాలు తెలుసుకోవాలని సూచించారు.

# అందరి దృష్టి ఈ నలుగురి పైనే

-మున్సిపల్ ఎన్నికల్లో కీలకం కానున్న నలుగురు..

-పేరు-పలుకుబడి-ఆర్థిక బలం ఉన్నవారు..

-ఏ పార్టీలో చేరనున్నారో ప్రశ్నార్థకం..?









**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ నలుగురు అభ్యర్థులు గంగా మోహన్ చక్రు, పండిట్ ప్రేమ్, అల్జాపూర్ మహేందర్, బదాం రాజ్ కుమార్ లు కీలకం కానున్నారు. నలుగురు పేరు పలుకుబడి, ఆర్థిక బలం ఉన్నవారు కావడంతో ఏ పార్టీలోకి వెళ్లిన ఆ పార్టీ బలపడుతుందని ఆర్మూర్ లో జోరుగా చర్చ జరుగుతోంది. గంగా మోహన్ (చక్రు) 2000 సంవత్సరంలో బిజెపి పార్టీ నుండి ఎంపీటీసీగా, 2009లో టిడిపి పార్టీ నుండి 15వ వార్డు కౌన్సిలర్ గా ఒకసారి, 2019లో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి రెండోసారి 15వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటారు. మాజీ లైన ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ తోనే నెట్టుకొస్తున్నారు. పార్టీ మారలేదు 15వ వార్డు బీసీ జనరల్ అనుకూలంగా రావడంతో కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు బిజెపిలో చేరుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

**-పండిత్ ప్రేమ్ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు..**

2001లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీగా, మున్సిపాలిటీ ఏర్పాటయ్యాక 2008లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి కౌన్సిలర్ గా, 2014లో రెండోసారి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించారు. పండిత్ ప్రేమ్ కు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డితో అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరి 9 సంవత్సరాల పాటు సీనియర్ నాయకుడిగా పార్టీకి సేవలందించారు. వదిన మున్సిపల్ చైర్పర్సన్ కావడానికి పండిత్ ప్రేమ్ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 32వ వార్డు బీసీ జనరల్ రావడంతో కాంగ్రెస్ పార్టీలో చేరి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

**-అల్జాపూర్ మహేందర్ 25వ వార్డు..**

గత మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 25 వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేయడానికి ఆశపడ్డారు. బీసీ ఉమెన్ రిజర్వేషన్ రావడంతో వదిన అల్జాపూర్ రేవతిని బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో దింపి గెలుపుకు కీలక పాత్ర పోషించారు. అధికారంలో లేకున్నా పార్టీ బలోపేతం కోసం జీవన్ రెడ్డి తో కలిసి పనిచేశారు. ఇంతవరకు పార్టీ మారలేదు. ప్రస్తుతం 25వ వార్డు బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో బిజెపి పార్టీలో చేరి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్లు వార్డులో ప్రచారం జరుగుతుంది. 25వ వార్డు బిజెపి పార్టీకి అనుకూలంగా ఉంటుందని, వార్డు ప్రజలు బిజెపి నుండి పోటీ చేయాలని అల్జాపూర్ మహేందర్ పై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది. మహేందర్ కూడా వార్డు ప్రజలకు హామీ ఇచ్చినట్లు సమాచారం.

**-బదాం రాజ్ కుమార్ 27వ వార్డు..**

గత మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు బిజెపి పార్టీ నుండి టికెట్ ఆశించారు. టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్(రెబల్) గా పోటీ చేసి ఒకే ఒక్క ఓటుతో గెలుపు వరించింది. ఏ పార్టీ సింబల్ లేకున్నా పలుకుబడితో గెలిచి అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో కొన్ని సంవత్సరాల పాటు కలిసి పనిచేసి ఆ తరువాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు 27వ వార్డుకు బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో సతీమణిని కౌన్సిలర్ గా నిలబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బిజెపి పార్టీలో చేరుతారని వార్డులో, పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. గతంలో బిజెపి పార్టీలో చేసిన అనుభవం ఉండడంతో బదాం రాజ్ కుమార్ కు బిజెపి పార్టీ నుండి టికెట్ కేటాయిస్తున్నట్లు బిజెపి వర్గాల్లో చర్చ జరుగుతుంది.

**నలుగురు కీలకం**

గంగా మోహన్ (చక్రు), పండిత్ ప్రేమ్, అల్జాపూర్ మహేందర్, బదాం రాజ్ కుమార్ లకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ప్రతినిధులు ఫోన్లు చేసి పార్టీల్లో ఆహ్వానిస్తున్నట్లు తెలిసింది. పేరు, పలుకుబడి, ఆర్థిక బలం ఉన్నవారు ఈ నలుగురు ఉద్దండులు ఏ పార్టీలోకి వెళ్లనున్నారో నని ఆర్మూర్ పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఈ నలుగురు ఉద్దండులు కీలకం కానున్నారు. ఏ పార్టీ నుండి పోటీ చేసిన గెలిచే సత్తా ఉన్న నాయకులు.

## ఓటర్ దినోత్సవ సందర్భంగా ఈపిఐసి కార్డులు పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** అదనపు కలెక్టర్ విక్టర్.. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఈ పి ఐ సి కార్డుల పంపిణీ వ్యాసరచన పోటీ సర్టిఫికెట్ల అదనపు కలెక్టర్ విక్టర్ ఆదివారం ప్రధానం చేశారు. జాతీయ ఓటరు దినోత్సవం ను పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువతను అధికారికంగా ఓటర్లుగా నమోదు చేసుకునే ఉద్దేశంతో వారి ఎలక్టర్స్ ఫోటో ఐడెంటిటీ కార్డులు (ఈపీఐసీ) 10 మందికి అదనపు కలెక్టర్ అందజేశారు. 18 ఏళ్లకు చేరిన ప్రతీ అభ్యర్ధిని ఓటర్?గా నమోదు చేసుకోవాలని సూచించారు జాతీయ ఓటరు దినోత్సవం నేపథ్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు/యువతకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత, యువత పాత్ర, అర్హత పొందిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన అవసరం పై అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టమైన వ్యాఖ్యానాలు చేశారు. అన తరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన మహిళలు



**భువనగిరి జనవరి 25. (అఖండభూమి న్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ 14వ మహాసభల సందర్భంగా హైదరాబాదులో నిర్వహిస్తున్న బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మహిళలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ బహిరంగ సభ వేదిక ద్వారా జాతీయ నాయకులు ప్రసంగిస్తారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలను చైతన్యవంతం చేసేందుకు జాతీయ మహాసభలు వేదికగా నిలుస్తాయని అన్నారు.....

## ఘనంగా 16వ జాతీయ ఓటర్ దినోత్సవం

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి....

తహసిల్దార్ ఆంజనేయులు...






**ఆలేరు జనవరి 25. (అఖండభూమి న్యూస్):** 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మై ఇండియా మై ఓటు నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ తమ తమ ఓటు హక్కులను ప్రతి ఎన్నికలలో 100% వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ ఐ ఆర్ ఓటర్ మ్యాపింగ్ చేయడంలో ఆలేరు నియోజకవర్గం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బిఎల్ఓ లకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్లు ఉపేందర్, అశోక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పూర్ణచంద్రరావు, భద్రయ్య, జిపిఓ లు యాదయ్య, జహంగీర్, బిఎల్ఓలు ఝాన్సీ, అనురాధ, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

మాజీ జడ్పీటీసీ తిర్మల్ గౌడ్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ. ఓటు హక్కును నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల్ గౌడ్ అన్నారు. ఆదివారం దోమకొండలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ చేశారు. 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, రెవిన్యూ సిబ్బంది, బూతు లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య మండల నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం






**ఆలేరు జనవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం నాడు జిల్లా అధ్యక్షులు మర్గారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్షులుగా నాగబండి మధుసూదన్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సముద్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఐత వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా నీలం రామన్న లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ బలోపేతనే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సముద్రాల (ఐడియా) శ్రీనివాస్, పడకంటి సందీప్, సరాబ్ సంతోష్ కుమార్, ఆర్యవైశ్య మహిళా నాయకురాలు సముద్రాల కల్పన, తదితరులు పాల్గొన్నారు....

## రంపచోడవరం గోకవరం రహదారి: రాత్రిపూట ఆవుల అడ్డంకులు, ప్రయాణికుల భయంకర అనుభవం



**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో ఐ.పోలంవరం నుంచి రంపచోడవరం దాటుకుని గోకవరం వెళ్ళే ప్రధాన రహదారి, స్థానికులకు ప్రతిరోజూ సమస్యగా మారింది. రోడ్డు మధ్యలో ఆవులు నిలిచి ఉండటం సర్వసాధారణం అయ్యింది. ప్రధానంగా రాత్రిపూట, తక్కువ లైట్ ఉన్న సమయంలో ఆవులు రోడ్డు మధ్యలో ఊరేగడం వల్ల డ్రైవర్లు తీవ్ర కష్టాల్లో పడుతున్నారు. ప్రయాణికులు చెబుతున్నట్టు, రోడ్డు మధ్యలో అనుకోకుండా ఆవులు నిలిచే కారణంగా కొన్ని చిన్న మరియు పెద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆవులను మరీ దగ్గరగా గమనించలేని సాంకేతికత, రోడ్డు వెలుతురు తక్కువ ఉండటం, వాహనాల వేగం ---ఇవన్నీ ప్రమాదాల అవకాశాలను పెంచుతున్నాయి. స్థానికులు, "రహదారిలో ఆవుల వలయం, ఎల్లప్పుడూ జాగ్రత్తగా డ్రైవ్ చేయాల్సి వస్తోంది. అధికారులు తక్షణమే పాడీ/కాంతి చిహ్నాలు, లేదా ఆవులు రోడ్డు నుంచి దూరంగా ఉండే ఏర్పాట్లు చేయాలి," అని కోరుతున్నారు. ప్రాంతీయ అధికారులు కూడా సమస్యను గుర్తించి, రోడ్డు భద్రత కోసం తగిన చర్యలు చేపట్టాలని ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. రాత్రిపూట సురక్షితమైన ప్రయాణానికి ఈ సమస్యకు తక్షణ పరిష్కారం అవసరం అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# బహుజన విముక్తి ప్రదాత, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు చిరస్మరణీయం

## ఘనంగా శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ.

**ఆలమూరు, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** డా బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం సూర్యరావుపేట గ్రామంలో శెట్టిబలిజ జాతిపిత, మహోన్నత ఆశయ సాధకులు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మరియు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి కేవలం ఒక సామాజిక వర్గానికే కాకుండా, మొత్తం సమాజానికి స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. "శెట్టిబలిజ సమాజ అభ్యున్నతి కోసం, వారి రాజకీయ, ఆర్థిక ఎదుగుదల కోసం ఆయన వేసిన పునాది నేడు ఎందరో నాయకులను తయారు చేసిందని, ఆయన ఆశయాలను



ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి," అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, శెట్టిబలిజ జాతిపితగా దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. "వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు ఆయన. నేడు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం మనందరికీ గర్వకారణం.యువత కూడా ఆయన ఆశయాలకు అనుగుణంగా బహుజన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంది," అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన




ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో పాటు,ఆయా డైరెక్టర్ లు,చైర్మన్ లు, స్థానిక కూటమి నాయకులు, భారీ సంఖ్యలో శెట్టిబలిజ సామాజిక వర్గ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. సూర్యరావుపేట గ్రామం ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. జై దొమ్మేటి.. జై శెట్టిబలిజ నినాదాలతో సభా ప్రాంగణం మారుమోగింది.

# ఉపాధి నీ దెబ్బకొట్టే కొత్త చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని పునరుద్ధరించాలి.!



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగేశ్వరావు డిమాండ్.....

**నందికొట్కూరు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండలం కొణిదల గ్రామంలో ఆదివారం రోజు ఉపాధి హామీ చట్ట సవరణ పై కరపత్రాలు పంచి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని ఉద్దేశంతో 2021 లో 1,11,000 కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించగా 2024,2025లో కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని వారి ఆరోపించారు. దేశవ్యాప్తంగా 6 కోట్ల మందికి ఉపాధి జాబ్ కార్డులు ఉన్నాయని వారందరికీ 100 రోజుల ఉపాధి పనులు కల్పించాలంటే కనీసం కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని కానీ 65 నుండి 85 కోట్లు మాత్రమే ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులు కేటాయించి ఉపాధి పని చేసిన కూలీలకు సకాలంలో బిల్లులు ఇవ్వకుండా ఉపాధి కూలీల కడుపులు కొడుతున్నారని వారు ఆరోపించారు, నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడి ప్రయోజనాల కోసం దాదాపు 12 లక్షల కోట్లు బడా బాబుల అప్పులు రద్దు చేశారు. మూడు లక్షల కోట్లు పన్నులు రద్దు చేశారని కానీ పేదవాళ్లకు కడుపు నింపేందుకు గ్రామాల్లో వలసలు నివారించేందుకు ఉపాధి హామీ చట్టం ద్వారా కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించి రోజు కు 600 వందలు వేతనం ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావడంలేదని వారు ఆరోపించారు, నేడు చట్టాన్ని స్కీమ్ గా మార్చి గాంధీ పేరు తొలగించి గాడ్సే పేరు పెట్టడం ఇది దేశ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదన్నారు,పాత చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్రాలు పది శాతం నిధులు కేటాయించాలని ఉన్నప్పటికీ కొత్త చట్టంలో కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం భరించాలని సవరణ చేశారని వారు తెలియజేశారు. పేరుకు మాత్రం 125 రోజులు పని పెంచినట్లు చెప్తూ మరోపక్క వ్యవసాయ పనులు ఉన్న సందర్భంగా 60 రోజులు పనులు నిలిపివేయాలని చట్టంలో సవరించడం విచారకరమన్నారు.2005 ఉపాధి హామీ చట్టంలో గ్రామసభల ద్వారా పనులు ఎంపిక చేసి కేటాయించడం జరిగేదని కానీ 2025 కొత్త చట్టంలో కేంద్రమే పనులు నిర్ణయిస్తుందని ఎక్కడ ఎప్పుడు ఏ పనులు ఇవ్వాలో కేంద్రమే నిర్ణయించే విధంగా సవరణ చేయడం అన్యాయమన్నారు కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు పాత చట్టాన్ని పునరుద్ధరించడం వరకు ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులుకే మద్దిలేటి,కే వెంకటేశ్వర్లు,సి.నాగన్న,కె తారేస్, లక్ష్మన్న, నాగేంద్ర, రంగస్వామి, రమణ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు పుట్టిన రోజు



పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం

**నర్సీపట్నం జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** పేదల పెన్నిధిగా, పేదల పక్షాన నిలిచే ప్రజాహిత నాయకుడిగా పేరుగాంచిన నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు జన్మదిన వేడుకలు ఈ నెల 26వ తేదీ సోమవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందుతూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ఆయన, తనదైన శైలిలో ముందుకు



సాగుతూ అందరినీ కలుపుకుని పోయే గుణంతో ప్రత్యేకంగా నిలుస్తున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అడుగుజాడల్లో నడుస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు. నాతవరం మండలంలోని వివిధ ప్రాంతాల్లో జీడిపిక్కల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి సుమారు 600 మంది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఉపాధితో పాటు ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఫ్యాక్టరీల్లో పనిచేసే కుటుంబాలకు గృహోపకరణాలు అందిస్తున్నారు. అలాగే మండలంలోని రామాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారు. ఇటీవల నాతవరం మండలం మర్రిపాలెం కస్తూర్బా బాలికల పాఠశాలకు అత్యాధునికమైన 70 టేబుళ్లను అందజేసి విద్యార్థినుల అవసరాలను తీర్చారు. అదేవిధంగా నాతవరం మండలంలోని ఒక ఎన్?జీఓను దత్తత తీసుకొని సుమారు 20 మంది పిల్లల విద్య, సంరక్షణ బాధ్యతలను స్వయంగా భుజాన వేసుకోవడం విశేషం. ఇటీవల నర్సీపట్నం మార్కెట్ యార్డులో పాడై మూలకు చేరిన ఆర్వో ప్లాంట్?ను సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న వారు, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు వైద్య ఖర్చులు అందజేస్తూ తన మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తున్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వెలగా వెంకటకృష్ణారావు జన్మదిన సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. ఈ నెల 26న ఆయన పుట్టిన రోజును ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సీపట్నం నియోజకవర్గం, నాతవరం మండలం, శరభవరం జీడిపిక్కల ఫ్యాక్టరీ వద్ద వికలాంగులకు వీల్?చైర్లు, పేదలకు దుప్పట్లు, పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ చేతుల మీదుగా జరగనుంది.

## వాటర్ ట్యాంక్ ఇంటింటి కుళాయిల కు శంకుస్థాపన చేసిన టిడిపి మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఎం బెన్నవరం గ్రామపంచాయతీలో గల డొంకాడ గ్రామంలో ఆదివారం గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో 20 లక్షల రూపాయలు ఆర్డబ్ల్యూఎస్ నిధులతో వాటర్ ట్యాంక్ మరియు ఇంటింటి కుళాయిలు కి శంకుస్థాపన చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు సౌకర్యం కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యంగా గిరిజన గ్రామాలలో త్రాగునీరు కి ఇబ్బంది లేకుండా ముందుగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు గ్రామ యువ నాయకులు వెంకటేష్ తమరాన శ్రీను అంకిరెడ్డి అప్పలనాయుడు చిటికెల సత్తిబాబు అప్పలనాయుడు చింతల సత్తిబాబు సుకల రాంబాబు నూకరాజు పొన్నపు రాజు డొంకాడ గ్రామ ప్రజలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు8వ వార్డు , హౌసింగ్ బోర్డ్ కాలనీలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేశారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కి చెందిన కామారెడ్డి బిచ్కుంద బాన్సువాడ ఎల్లారెడ్డి మున్సిపాలిటీలకు సంబంధించిన జనసైనికులు హాజరయ్యారు. 8వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థి నర్సాగౌడ్ జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం . దినేష్ జీవన్ నాయక్ శ్రీకాంత్ తోకలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సా గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీలో పోటీ చేస్తుందని జనసేన కార్యకర్తలు అభిమానులు సహకారంతో పోటీ చేస్తున్న వార్డుల్లో గెలుపు దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేశం జాజారీ దినేష్, మల్లేశం, జీవన్ నాయక్, శ్రీకాంత్, కోలా శరత్, లింగంపేట్ మల్లికార్జున్, బిచ్కుంద పవన్ కళ్యాణ్, సుభాష్, రాజ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

# జీవకోటికి వెలుగు ప్రసరింపచేసేది ఆ సూర్య భగవానుడే

నందికొట్కూరు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖరరెడ్డి.



**నందికొట్కూరు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం కోటవీధిలో వెలసినశ్రీ సూర్యనారాయణ స్వామికీ ఆదివారం రథసప్తమి సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు,నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బైరెడ్డి. రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆదివారం రథసప్తమి రావడం ఎంతో విశిష్టమైన, పవిత్రమైన రోజు అన్నారు. ప్రాణకోటి మనుగడ, జీవకోటికి శ్రీ సూర్య భగవానుడే వెలుగు ప్రసరింపచేస్తున్నారని,సూర్యుడు కొన్ని నిముషాలు తన కాంతికిరణాలను సమయానికి ప్రసరించకుంటే కొట్లాది జీవరాసులు తమ ఉనికినే కోల్పోతాయని, అంత శక్తి వంతుడు సూర్య నారాయణ స్వామి అన్నారు. ఈ పూజల్లో బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి వెంట నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి.సుధాకర్ రెడ్డి,పల్లె రఘు రామిరెడ్డి, మురళీధర్ రెడ్డి, టిడిపి నాయకులు సైఫ్ ఖాన్, బంగారు. వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## బాలేశ్వర స్వామి రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా ఎస్పీ నితిక పంత్





**ఆసిఫాబాద్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి ప్రతినిధి కొమురంభీం జిల్లా, ఆసిఫాబాద్ లో,రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో ఉన్న శ్రీ బాలేశ్వర స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హరిత, జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్ పాల్గొని రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ శ్రీ బాలేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి జిల్లా ప్రజల సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీకి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, క్యూలైన్లు వంటి అన్ని అవసరమైన వసతులను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. జాతరను దృష్టిలో ఉంచుకుని ఆలయం పరిసర ప్రాంతాల్లో సరిపడ పోలీస్ బందోబస్త్?ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీ నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనుమాక కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు





**ఆలమూరు, జనవరి 25(అఖండ భూమి న్యూస్):**మడికి శివారు చిలకలపాడు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు పెనుమాక సూరిబాబు సోదరుడు సుబ్రమణ్యం కుటుంబాన్ని మరియు సోదరుడు సూరిబాబు, వారి కుమారుడు నరేష్, సుబ్రమణ్యం అల్లుడు మల్లిపూడి దొరబాబు, పెనుమాక రాంబాబు లను పరామర్శించి మృతికి సంబంధించి వివరాలను తెలుసుకుని ఓదార్చారు.అలాగే సుబ్రమణ్యం చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, కొత్తపల్లి కృష్ణ, కొత్తపల్లి నగేష్, సత్తినేటి వెంకన్న, మల్యాల రాజేష్, కొల్లి రామకృష్ణ, దూలం పెద్ద, గిరీష్, శ్యామె లు, పాలూరి నాగేశ్వరావు , పాలూరి జగదీష్, చెల్లబోయిన శ్రీనివాస్, పిల్లి రాంబాబు,పాలూరి సుబ్బరాజు, పట్టాభి,అడ్డాల సత్యనారాయణ రాజు, పలువురు టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పల్లెలు కళకళ,కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**ఆలమూరు, జనవరి 25(అఖండ భూమి న్యూస్):**కూటమి ప్రభుత్వంలో పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పన వేగంగా జరుగుతుందని,దానితో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.ఆదివారం ఆలమూరు మండలంలో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం, రహదారి మరమ్మత్తు పనుల ప్రారంభం కార్యక్రమాల్లో ఆయన కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు.మొదటగా చొప్పెల్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు.అనంతరం రూ.35లక్షల నిధులతో చేపట్టిన సంధిపూడి-వెదురుమూడి ఆర్ అండ్ బి రహదారి మరమ్మత్తు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం రూ.30లక్షలతో చేపట్టనున్న చింతలూరు ప్రధాన రహదారి మరమత్తు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులను కలిసిన టిడిపి నాయకులు





**తుగ్గలి జనవరి 25 (అఖండ భూమి న్యూస్:-)** ఆదివారం రోజున జొన్నగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున ని మరియు పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్ ని చెన్నంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇవి రాజేంద్ర గౌడ్, జయచంద్ర గౌడ్, భాను చంద్ర గౌడ్ జొన్నగిరి అలాగే పత్తికొండ పోలీస్ స్టేషన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సైలను శాలువలతో సన్మానించారు.

## కళాకారులకు అన్ని విధలుగా అండగా ఉంటాం. టిడిపి యువ నాయకులు ఇ వి రాజేంద్ర గౌడ్



**తుగ్గలి జనవరి 25 (అఖండ భూమి న్యూస్:** ఈ కాలంలో అంతరించిపోతున్న కళారంగానికి తాము ప్రాధాన్యత ఇచ్చి ఆదుకుంటామని టిడిపి యువ నాయకులు ఇ వి రాజేంద్ర గౌడ్ తెలిపారు. చెన్నంపల్లి సేవాసప్ప ఉరుసు సందర్భంగా కోలాటం వేసిన కళాకారులను అభినందించి ఆయన తనవంతుగా 6000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. కళాకారులు మాట్లాడుతూ తమకు ఆర్థిక సహాయం అందించిన నాయకులకు కళాకారులను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి మా ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర గౌడ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవంలో ప్రజాస్వామ్యంపై అవగాహన








**రంపచోడవరం నియోజకవర్గం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో ముసురుమిల్లి ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలోని తామరపల్లి, ముసురుమిల్లి, పెద్ద భారంగి గ్రామాల్లో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం, తామరపల్లి సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి పాల్గొని గ్రామస్తులతో ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటర్?గా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు అనేది హక్కుతో పాటు బాధ్యత కూడా అని పేర్కొన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చని సూచించారు. అనంతరం, గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నిరంతరంగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న వృద్ధులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. అలాగే జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు లక్ష్మి, సరస్వతి, పీసా ఉపాధ్యక్షులు వేమన్న, బాలు రెడ్డి, వీఆర్వో ప్రభావతి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మహిళా పోలీస్ కృష్ణవేణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రోషిణి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించిన

నాతవరం తాసిల్దార్ ఏ వేణుగోపాల్






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ అరకు సత్యనారాయణ విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు అనంతరం హైస్కూల్ నుండి మెయిన్ రోడ్డు వరకు విద్యార్థులు అధికారులు నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం నాతవరం బస్టాండ్ లో మానవహారం చేసి వాటర్లచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది గత కొన్నేళ్లుగా ఓటు వేసిన సీనియర్ సిటిజన్స్ కు పూలమాలతో సత్కరించి వారు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం 18 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని వాటి గురించి అందరూ వివరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు వీఆర్వో శేషు మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాల బాబు ఐ టి డి పి కన్వీనర్ శెట్టి గోపి టిడిపి మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లావ శెట్టి నానాజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కూండ్రపు సత్యనారాయణ పాఠశాల సిబ్బంది రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో 6వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే శల జాజాల సురేందర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి పట్టణంలోని ఆరో వార్డులో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఇంటింటికి వెళ్లి ఆదివారం ప్రచారం చేశారు. కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ వాళ్లు ఇంటికొచ్చి ఓటు అడిగితే ఈ బాకీ కార్డు చూపించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆ తర్వాత ఓటు అడగాలని సూచించారు. గత ప్రభుత్వంలో గౌరవ కేసీఆర్ గారి నాయకత్వంలో ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన అభివృద్ధి మరియు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## గోవిందగిరిపై ఘనంగా రథసప్తమి వేడుకలు

**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం రూరల్ పరిధిలోని ఐ.పోలవరం గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రంలో రథసప్తమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా ఆలయ అధికారులు రూపుశాయి, ప్రసాద్ పర్యవేక్షణలో అర్చకులు పార్థస్వామి, శ్రీ మణికంఠస్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు సూర్యప్రభ (తిరుచివాహనం) వాహనంపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శన భాగ్యం కల్పించారు. ఉదయ సూర్యకిరణాలతో మెరిసిపోతున్న స్వామివారి విహారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం కావడంతో పాటు రథసప్తమి పర్వదినం కావడం చేత పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించి భక్తిభావంతో పర్వదినాన్ని జరుపుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, శ్రీవారి వాహన సేవకులు అందించిన సేవలను హిందూ ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి ప్రశంసించారు. అలాగే ఆలయ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న దాతల సహాయాన్ని కొనియాడుతూ, వారి ప్రోత్సాహంతోనే గోవిందగిరి క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత విస్తరిస్తోందని పేర్కొన్నారు. భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామివారి రథసప్తమి వేడుకలు గోవిందగిరి కొండపై ఆధ్యాత్మిక శోభను మరింత పెంచాయి.

## వరలక్ష్మి వైద్యశాల ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం లోని రెడ్డి పాలెం సెంటర్ సమీపంలో గల వరలక్ష్మి వైద్యశాలలో నిర్వహించినఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది అని డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందని డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 9 మంది నిపుణ వైద్యులు పాల్గొని వివిధ విభాగాల్లో 350 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. అవసరం అయిన వారికి ఉచితంగా రక్తం పరీక్షలు నిర్వహించారు. అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ డాక్టర్ శ్రీరామ ఆంజనేయులు డాక్టర్ సి. హెచ్. భాను ప్రసాద్ డాక్టర్ ఉప్పాల విద్యాసాగర్ డాక్టర్ మర్రి అనూష దీప్తి డాక్టర్ కాటూరి శ్రీనివాసు డాక్టర్ యం వెంకట రమణ డాక్టర్ బడుగు శ్రీ కృష్ణ డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు

## గుబ్బాలమ్మ ఆలయ అభివృద్ధికి కంబాల లక్ష రూపాయల విరాళం



**గోకవరం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయానికి రంగులు వేయించే కార్యక్రమానికి తనవంతు సహకారంగా ఈ విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు ఆలయం వద్ద అందజేశారు. గుబ్బాలమ్మ ఆలయానికి సంపూర్ణంగా రంగులు వేయించేందుకు సుమారు ఐదు లక్షల రూపాయల వరకు వ్యయం అవుతుందని ఆలయ కమిటీ సభ్యులు గతంలో కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన మొత్తం ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలో మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కును ఆలయ చైర్మన్ ఆచంట రాజు, వైస్ చైర్మన్ సన్యాసిరావు, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు తదితర కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. మిగతా మొత్తాన్ని త్వరలోనే అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు కంబాల శ్రీనివాసరావు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవత ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ, టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గన్ మిసఫైర్ అవ్వడంతో రైల్వే కాన్స్టేబుల్ మృతి...





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 25,(అఖండభూమి న్యూస్ ):** డోన్ రైల్వే స్టేషన్ లో ఏ ఆర్ కానిస్టేబుల్ పెద్దయ్య ప్రమాదవశాత్తు గన్ ఫైర్ అయ్యి మృతి చెందడం జరిగింది, గత రాత్రి డ్యూటీ ముగించుకొని వేకువజామున మూడు గంటలకు జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో గన్ సరెండర్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు గన్ ఫైర్ అయ్యి మృతి చెందడం జరిగిందని. గుంతకల్లు రైల్వే జి ఆర్ పి డిఎస్పి శ్రీనివాస్ ఆచారి. కర్నూల్ రైల్వే సర్కిల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి . డోన్ జిఆర్పిఎస్ఐ బిందు మాధవి తెలిపారు. ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం కింద కుటుంబానికి లక్ష రూపాయలు అందించారు.

## నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన APSSDCL చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి..



**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసినటువంటి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితమ్మ గారిని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలు





**భద్రాచలం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదినం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ నేతృత్వంలో స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా పెద్దలు, వృద్ధుల సమక్షంలో ఎమ్మెల్యేతో నాయకులు, కార్యకర్తలందరూ కేకును కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించి అక్కడున్న వృద్ధులు, పెద్దవారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులందరికీ డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు గారు మాట్లాడుతూ...ప్రజా సేవలో భాగంగా నేను ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎన్నో కార్యక్రమాలకు వెళుతూ ఉంటానని, కానీ ఈరోజు ఇక్కడ ఇంతమంది వృద్ధులు, పెద్దవారి మధ్యలో నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా మనసుకు ఎంతో ఆనందాన్ని కలిగించింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, 10వ వార్డు మెంబర్ నిట్టా రాజు, ఎన్.ఎస్.యు.ఐ డివిజన్ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, ఆర్జి సోషల్ మీడియా డివిజన్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, ఓ.బి.సి.సెల్ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, మాగాపు రాజు, యూత్ కాంగ్రెస్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, యూత్ నాయకులు కుందవరపు శ్యామ్ కుమార్, మాచినేని భాను, గొడుగు సాయి, అరవింద్, అంబటి నాగరాజు, సాయి, బీట్ల శ్రీనివాస్, శ్రీను, మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రచారం



జాడి దిలీప్ కుమార్. జిల్లా ఇంచార్జి ప్రతినిధి



**జైనూర్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం, ఆసిఫాబాద్ జిల్లా. జైనూర్, కెరమెరి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం.ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్.ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ పంచాయతీల్లో తీర్మానం చేయాని ఏఐసీసీ, టీపీసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో కుంరం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం జైనూర్, కెరమెరి మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జైనూర్ మండల కేంద్రంతో పాటు,జంగాం, కెరమెరి మండలం గోయెగావ్ తదితర గ్రామాలను సందర్శించిన సుగుణక్క, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలను కలుసుకొని తీర్మానం ప్రాధాన్యతను వివరించారు. ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ అనేది ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాకుండా, పూర్తిగా గ్రామీణ ప్రజల ఉపాధి, గ్రామాల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించినదని ఆమె స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీల్లో తీర్మానం చేసి, సంబంధిత సర్పంచ్ సంతకం, ముద్రతో కూడిన ప్రతిని కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయానికి పంపాలని ఆమె కోరారు. ఈ విషయంలో అన్ని గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా సహకరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్, జైనూర్ మండల అధ్యక్షుడు ముఖీద్, జంగాం సర్పంచ్ పేందూర్ అనసూయ-అర్జున్,ఉప సర్పంచ్ సయ్యద్ సజాద్,నాయకులు సుదర్శన్, భగవంత్ రావు, రహీం,అజ్జులాల,అబ్దుల్,ఇర్ఫాన్, సిద్దేశ్వర్, జైరామ్,ప్రకాష్, రఫీఖ్,కెరమెరి మండలం గోయెగావ్ సర్పంచ్ ఆత్రం ఆనంద్ రావు,ఉప సర్పంచ్ మొహాలీ, రామదాసు, వార్డు మెంబర్ సముద్రాల తిరుపతి, కాంగ్రెస్ కార్యకర్తలు కనక చరణ్ దాస్, కేంద్రే గణేష్ , మొహర్లే బుచన్న ,ఆడే దిలీప్, వాడాయి జీవన్,ఆడే బాపూజీ, పార్టీ లక్ష్మణ్, మందడే విశ్వనాథ్, ఖైరి ఉప సర్పంచ్ తక్సుండే వినోద్, మొహర్లె సంతోష్ , మొహర్లే ఆత్మేశ్వరి,ఆడే శారద, నీకోడే ప్రశాంతి, వడై శంకర్ ,ఆడే రామ రావు జీ, ఆత్రం రాజు, ఆత్రం తిరుపతి, గుర్నులే హేమాజీ, షేక్ మహమ్మద్, షేక్ అహ్మద్,మహమ్మద్ సుజాయిత్ ఖాన్,మందడే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు ఇది ప్రజాస్వామ్యానికి ప్రాణం

జాడి దిలీప్ కుమార్ కొమురంభీం జిల్లా ఇంచార్జి ప్రతినిధి.

**చింతల మానేపల్లి జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, చింతల మానేపల్లి మండల కేంద్రం లోని తన కార్యాలయం. మాజీ ఎం పి పి దుబ్బుల నానయ్య. మాట్లాడుతు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ప్రభుత్వ వ్యవస్థ మాత్రమే కాదు. ప్రతి పౌరుడికి సమానమైన రాజకీయ హక్కులు కల్పించడమే నిజమైన ప్రజాస్వామ్యం. అందులో అత్యంత కీలకమైనది ఓటు హక్కు. ఈ హక్కు ద్వారా ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే అధికారం పొందుతారు. భారతదేశంలో ఈ ఓటు హక్కు అన్ని వర్గాలకు సమానంగా అందిందంటే, దానికి ప్రధాన కారణం డా. బీ.ఆర్. అంబేడ్కర్ దృఢమైన దృష్టి, నిరంతర పోరాటం. యూనివర్సల్ అడల్ట్ ఫ్రాంచైజ్ అంబేడ్కర్ గారి చారిత్రక ఆలోచన బ్రిటిష్ పాలన కాలంలో ఓటు హక్కు అన్నది సంపద, ఆస్తి, పన్ను చెల్లింపు, అక్షరాస్యత వంటి అర్హతలతో ముడిపడి ఉండేది. సామాన్య ప్రజలు, శ్రామికులు, దళితులు, మహిళలు రాజకీయ వ్యవస్థకు పూర్తిగా దూరంగా ఉంచబడేవారు. ఈ అన్యాయ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించిన తొలి భారతీయ ఆలోచకుల్లో డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ముఖ్యులు. సౌత్?బరో కమిషన్ సౌతబో కమిటీ -- 1919. ముందు ఆయన సమర్పించిన వినతిపత్రంలో, "లింగం, కులం, మతం, ఆస్తి, విద్య అనే భేదాలు లేకుండా ప్రతి పెద్దవయసు భారతీయుడికి ఓటు హక్కు కల్పించాలి" అని స్పష్టంగా డిమాండ్ చేశారు. ఇది భారతదేశంలో యూనివర్సల్ అడల్ట్ ఫ్రాంచైజ్ కోసం చేసిన మొదటి శాస్త్రీయ, రాజకీయ విన్నపంగా చరిత్రలో నిలిచింది. రాజ్యాంగం ద్వారా సమాన ఓటు హక్కు.భారత రాజ్యాంగ రూపకల్పన సమయంలో డా.బి ఆర్ అంబేడ్కర్ ఈ సూత్రాన్ని రాజ్యాంగంలో మౌలికంగా పొందుపరచేందుకు తీవ్రంగా శ్రమించారు. ఆయన దృష్టిలో రాజకీయ ప్రజాస్వామ్యం నిలవాలంటే, ముందుగా సామాజిక ప్రజాస్వామ్యం అవసరం. ఆ సమయంలో కొందరు నాయకులు, ముఖ్యంగా "దేశం అక్షరాస్యతలో వెనుకబడి ఉంది" అనే కారణంతో పరిమిత ఓటు హక్కును సమర్థించారు. ఈ సందర్భంలో బాబాసాహెబ్ వల్లభాయ్ పటేల్ వంటి ప్రముఖ నాయకులతో కూడా తీవ్ర అభిప్రాయ భేదాలను ఎదుర్కొన్నారు. అయినా వెనక్కి తగ్గకుండా, ప్రతి భారతీయుడికి ఓటు హక్కు కల్పించాల్సిందే అనే సిద్ధాంతాన్ని గట్టిగా నిలబెట్టారు. భారతీయ మహిళలకు ఓటు హక్కు ఒక విప్లవాత్మక మార్పు ఈ రోజు భారతదేశంలోని ప్రతి మహిళ ఓటు హక్కును వినియోగించుకుంటోంది. ఇది సహజంగా వచ్చిన హక్కు కాదు; ఇది ఒక చారిత్రక పోరాట ఫలితం. స్వాతంత్ర్యం ముందువరకు భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక దేశాల్లో కూడా మహిళలకు ఓటు హక్కు ఉండేది కాదు. ఓటు హక్కు అనేది "పురుషుల రాజకీయ హక్కు"గా మాత్రమే భావించబడేది. డా. అంబేడ్కర్ మాత్రం మహిళా--పురుష సమానత్వాన్ని రాజ్యాంగంలో మౌలికంగా ప్రతిష్ఠించారు. అందువల్లే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన వెంటనే భారతీయ మహిళలకు సంపూర్ణ ఓటు హక్కు లభించింది. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత సమగ్ర ప్రజాస్వామ్యంగా నిలిపింది. నేషనల్ ఓటర్స్ డే హక్కుతో పాటు బాధ్యత ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశం ఒక్కటే - ఓటు హక్కు విలువను గుర్తు చేయడం, యువతలో ప్రజాస్వామ్య చైతన్యం పెంపొందించడం. ఓటు హక్కు కేవలం హక్కే కాదు, అది ఒక సామాజిక బాధ్యత. డా. అంబేడ్కర్ ఇచ్చిన ఈ హక్కును సజాగ్రత్తగా, వివేకంతో వినియోగించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం



నిలుస్తుంది. ఈ రోజు మనం స్వేచ్ఛగా ఓటు వేస్తున్నామంటే, అది సహజంగా వచ్చిన వ్యవస్థ కాదు. అది డా. బీ.ఆర్. అంబేడ్కర్ దూరదృష్టి, ధైర్యం, ప్రజాస్వామ్యంపై ఉన్న అపార విశ్వాసం వల్ల సాధ్యమైంది. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా, ఆ మహానుభావుడి సేవలను స్మరించుకుంటూ - మన ఓటు హక్కును గౌరవిద్దాం, బాధ్యతతో వినియోగిద్దాం అని నియోజకవర్గం ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సమస్త ప్రజానీకానికి జాతీయ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తంటికొండపై భక్తిశ్రద్ధలతో రథసప్తమి వేడుకలు







**గోకవరం, జనవరి 25(అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా తంటికొండపై శ్రీదేవి, భూదేవి సమేత స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చున్నదొర ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మాఘమాసం ఆదివారం రథసప్తమి పర్వదినం కావడంతో ఉదయం నుంచే భక్తులు తంటికొండకు భారీగా తరలివచ్చారు. ఈ వేడుకలకు కాకినాడ జిల్లా అధ్యక్షుడు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తంటికొండ గ్రామం నుంచి ఆనవాయితీ ప్రకారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పాలకావిడలను ఊరేగింపుగా కొండపైకి తీసుకువచ్చారు. స్వచ్ఛమైన ఆవుపాలతో స్వామివారికి పాలాభిషేకం నిర్వహించగా, ఈ దృశ్యాన్ని జ్యోతుల నవీన్?తో పాటు భక్తులు, నాయకులు భక్తిభావంతో తిలకించారు. అనంతరం కొండపై ఆవు పిడకల పొయ్యిపై పాలు పొంగించే కార్యక్రమంలో జ్యోతుల నవీన్ పాల్గొని మట్టి కుండలో పాలు పోసి పర్వదిన ప్రత్యేకతను చాటారు. భక్తులంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీ సూర్యభగవానుడికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆవు పిడకల పొయ్యిపై వండిన క్షీరాన్నాన్ని స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, తంటికొండ వెంకటేశ్వర స్వామి దర్శనం చేయడం అపూర్వ అదృష్టమని, ఏడుశని వారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలమని పేర్కొన్నారు. తాతల కాలం నుంచి తంటికొండ వెంకన్న దర్శనం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నియోజకవర్గంలో తొలి అభివృద్ధి కార్యక్రమంగా తంటికొండ దేవస్థానానికి సిమెంట్ రోడ్డును నిర్మించామని తెలిపారు. అలాగే శ్రీవారి ఆలయాన్ని రాతి నిర్మాణంగా అభివృద్ధి చేయడానికి రూ.6 కోట్ల టీటీడీ నిధుల కోసం స్థానిక శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ నిరంతరం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. ఆలయ అభివృద్ధిలో నెహ్రూ కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, జగ్గంపేట మండల కన్వీనర్ జీను మణిబాబు, గోకవరం మండల కన్వీనర్ పిల్లా చంటి బాబు, మంగ రౌతు రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి, మలిరెడ్డి సిరి, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము, బొట్ట రామకృష్ణ, చింతల



నాగు, బద్దిరెడ్డి రవి, నాగం వెంకటపతి, ఆలయ ఈవో చల్లా ఉదయబాబు నాయుడు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ తంటికొండ వాస్తవ్యులు స్వర్గీయ బద్దిరెడ్డి నరసయ్య దొర -- వెంకయ్యమ్మ దంపతుల కుమార్తెలు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానం భక్తుల మనసులను మరింత హత్తుకుంది.

# కొత్తపేటలో నియోజకవర్గ కాపు పెద్దల సమన్వయ సమావేశం





**ఆలమూరు, జనవరి 25(అఖండ భూమి న్యూస్):** కొత్తపేటలో ఆదివారం స్వర్గీయ సలాది స్వామి నాయుడు స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ సలాది రామకృష్ణ అధ్యక్షతన కొత్తపేట నియోజకవర్గ కాపు పెద్దల సమన్వయ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా విశిష్ట అతిథి అయిన సలాది రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు 20 నెలలైనా కాపు జాతికి ఏ విధమైన ఉపకారం చేయలేదని, ఇకనైనా కాపు జాతి అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్? చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ 2014లో టిడిపి గవర్నమెంట్ లో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 5000 కోట్లు ఇస్తానని అన్నారని కేవలం 300 కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా వెనకబడిన కాపు జాతికి విద్య వైద్యం ఉచితంగా అందించాలని, కాపు జాతి లోని పేదలకు విద్యా ఉద్యోగాల్లో 5% రిజర్వేషన్లు అమలు చేయాలని డాక్టర్ చల్లా అన్నారు. అలాగే కాపు నాయకుడు వారా ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కాపు కులస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే మరో నాయకుడు కోటిపల్లి రామారావు మాట్లాడుతూ కాపు సోదరులందరూ కలిసిమెలిసి ఉండాలని, సమస్యలపై ఐకమత్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని 21 మంది కాపు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు జనిపి రెడ్డి తాతారావు, పెద్దిరెడ్డి మల్లికార్జునరావు, తులా రాజు, వాడపల్లి వీరబాబు, ఎలుగుబట్ల సత్యనారాయణ, బొరుసు విజయ కరుణ్ కుమార్, సలాది శివ పవన్ ప్రకాష్, సలాది చిన్న, సిద్ధల రాముడు, పప్పుల సతీష్, నా మన దుర్గాప్రసాదరావు, ఎలుగుబంట్ల సాయిబాబా, శ్రీపతి వీర్రాజు, బొబ్బిలి పైడిరాజు, సలాది బ్రహ్మాజీ, ఆచంట సాయి తదితరులు పాల్గొన్నారు.

# జీడి పంట పై సన్నగిల్లు తున్న చెందుతున్న ఆశలు



మారుతున్న పూత పోగమంచుతో రైతుల ఆందోళన.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** వేలాది ఎకరాల్లో గిరి రైతుల జీడి పంట కు ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవటంతో జీడిమామిడి తోటలకు ఊపిరి పోసినట్టయింది. అయితే రైతులు ఆశించినట్టుగానే జీడి పూత ఎప్పుడూ లేనంతగా విరబూసి కాచిందింది . తితలీ తుఫాన్ తరువాత దాదాపు ఐదేళ్ళ తరువాత జీడి పూత పట్ల తొలిసారిగా రైతుల్లో ఆశలు రేకెత్తించాయి. కానీ ఆ.. ఆశలపై పొగ మంచు నీళు జల్లుతుంది. రెండు వారాలుగా పొగ మంచు విరివిగా రావటంతో వంటి కారణంతో వచ్చిన పూత మాడిపోతుందటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో నెల రోజుల పాటు చలి తీవ్రత ఉండటం, దానికి తోడు పొగ మంచు వేదజల్లటం వంటి ప్రభావంతో ఇలాగే కొనసాగితే మొత్తం పంట అంతా దెబ్బతినే అవకాశం లేకపోలేదని రైతులు నిరాశ చెందుతున్నారు. ఇప్పటికే అధిక శాతం పంట కు పిక్క ఉన్న పరిస్థితి కనిపిస్తుంది. గత కొన్నేళ్లుగా దిగుబడి లేక తీవ్ర నష్టాలను సవిచూ చిన రైతులకు ఈ ఏడాదైనా జీడి పంట బాగుండొచ్చు అని ఏంతో కొంత చూడొచ్చు అని ఆశించిన రైతులు ప్రారంభంలోనే వాతావరణం ఇలా ఉండటంతో ఎక్కువ మంది రైతులు నిరాశ పడుతున్నారు. ప్రకృతి వైపరిత్యాలు ఎప్పుడేలా ఉంటాయో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా రాత్రంతా పొగ మంచు మధ్యాహ్నం ఎండ తీవ్రత తో జీడి పూత నల్లగా మాడిపోతుండటంతో ఆయా జీడి రైతులు నిరాశ కు గురవుతున్నారు. చాలా గ్రామాల్లో జీడి పూత మాడి రాలిపోతున్న పరిస్థితి. కొయ్యూరు మండలంలో దాదాపు నాలుగు వేలకు పైనే జీడి పంట పండిస్తున్నారు. ఐదేళ్లుగా వేల రూపాయిలు పెట్టుబడులు పెట్టి తోటలకు సస్య రక్షణ కల్పిస్తున్న పంట దిగుబడి లేకపోవడం తో తమ ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్న మని పలువురు జీడి రైతులు అంటున్నారు. ఏటా ఇదే విధంగా వేల రూపాయిలు ఖర్చు చేస్తే చేతికి అసలు అందలేని పరిస్థితే తప్పా సుఖం లేదని అంటున్నారు. జీడి పంట పై వారు మాట్లాడుతూ ఆరు గాలం శ్రమ.. బాకీలకు జమ అన్నట్టుగానే తమ బతుకులు ఉన్నాయి తప్పా ఏమాత్రం ప్రయోజనం లేదని అంటున్నారు. మరో నెల వరకు చూడాలి మరి ఈ పరిస్థితికి చేరుతుందో జీడి పంట అని నిరాశ తో జీడి రైతులు అంటున్నారు.

# అంగరంగ వైభవంగా వాకర్స్ హెల్త్ క్లబ్ జిల్లా 103 గవర్నర్ గా తోలేటి సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథులుగా హాజరైన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వి రవిరాజు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్







**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట చాప్టర్ 152 ఏరియా 1 ఆధ్వర్యంలో జిల్లా 103 వాకర్స్ గవర్నర్ గా జగ్గంపేట రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ సంఘం అధ్యక్షులు, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు కాపు సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి తోలేటి సూర్యనారాయణ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవిరాజు గవర్నర్ తోలేటి సూర్యనారాయణ తోను, క్యాబినెట్ మెంబర్స్ తోను ప్రమాణస్వీకారం చేయించారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకారం చేసిన తోలేటి సూర్యనారాయణ ను క్యాబినెట్ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవిరాజు మాట్లాడుతూ ప్రపంచంలో వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ 1650 క్లబ్ లతో 5లక్షల మంది సభ్యులతో ఆరోగ్యమే మహాభాగ్యం, నడు నడిపించు అనే నినాదంతో పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ నడవాలని నడక ఆరోగ్యానికి మంచిదని వాకర్స్ క్లబ్ స్థాపించడం జరిగిందని అనేక ఆరోగ్య శిబిరాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు కూడా చేస్తున్నామని, వాకర్స్ క్లబ్ లో సభ్యులందరికీ హెల్త్ కం ఐడి కార్డులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జగ్గంపేట కు వాకర్స్ క్లబ్ కోసం స్థలం ఇమ్మని కోరుతూ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు వినతిపత్రం అందజేయ గా ఆయన వెంటనే స్పందించి జగ్గంపేట కోనేటి వద్ద వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్న పార్కు వద్దనే స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ నా ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చే సిన అతిరథ మహారథులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకు ంటున్నానని మా వాకర్స్ క్లబ్ ద్వారా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని మీరంతా ఆరోగ్యం కాపాడుకోవాలంటే వాకర్స్ క్లబ్ లో చేరాలని పిలు నిచ్చిరి. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ప్రతినిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం తో ముందుండే మీరందరూ వాకర్స్ క్లబ్ లో ఉండడం ఎంతో సంతోషంగా ఉందని వాకర్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు వెలకట్టలేవని తెలుగు నేల విశాఖపట్నంలో స్థాపించిన ఈ వాకర్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా క్లబ్బులు ఏర్పడడం తెలుగు వారందరూ గర్వించదగ్గ విషయం అని మీకు ఏ అవసరం వచ్చినా ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి ఎస్ శర్మ, కోడూరి రంగారావు, రావి కృష్ణారావు, పి గోవింద గుప్తా, ఎం భాస్కరరావు, కోనేటి రవిరాజు, ముని కృష్ణ యాదవ్, డాక్టర్ నాగేంద్ర , తాతారావు , మల్లేశ్వరరావు, వెత్సానాగ సత్య ,పూర్రే సూరన్న ,ఇళ్ళబుద్దాజీ,డి సత్యనారాయణ మూర్తి ,సమ్మెట సాయిరాం , జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి పొట్టి రాజేష్ ,మానేపల్లి సతీష్ కొత్త నాగ పండు ,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో స్నేహితుడి హత్య



**చిలకలూరిపేట జనవరి 25( అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 29వ వార్డు రాగన్నపాలెం ప్రాంతంలో ఆదివారం మద్యం మత్తులో తలెత్తిన వివాదం ఒకరి ప్రాణాన్ని బలితీసుకుంది. స్నేహితుడి చేతిలోనే మరో స్నేహితుడు హతమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.పట్టణంలోని రాగన్నపాలెం జమ్మి చెట్టు సమీపంలో బోయిడి ప్రతాప్, నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులు స్నేహితులు. వీరిద్దరూ ఉదయం నుంచి కలిసి మద్యం సేవించారు. అయితే, మద్యం మత్తులో ఉన్న సమయంలో ఇద్దరి మధ్య అకస్మాత్తుగా ఘర్షణ చోటుచేసుకుంది.ఈ గొడవ తీవ్రరూపం దాల్చడంతో నాగరాజు ఆగ్రహంతో ఊగిపోయి, తన కత్తితో ప్రతాప్ గుండె కింద, పొట్ట భాగంలో బలంగా పొడిచాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ప్రతాప్ కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

ముఖ్య అతిథిగా ఎం ఆర్ కె మూర్తి



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** అన్ని దానాలలో నేత్రదానం కూడా ఒక ప్రధానమైనదని అటువంటి నేత్రదానం ద్వారా పదిమందిని చూడగలిగే కంటిచూపు నివ్వడం గొప్ప విషయం అని టిడిపి సీనియర్ నాయకులు ,డిసి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. చెరుకుపల్లి గ్రామస్తులు మల్లెల సాంబశివరావు జ్ఞాపకార్థం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ముఖ్యఅతిథిగా ఎం ఆర్ కే మూర్తి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఎంతోమందికి ప్రధానంగా కంటి సమస్య వస్తుందని అటువంటి కంటి సమస్య నివారణకు ఇటువంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మల్లెల శ్రీనివాసరావు, సురేష్ లు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించి ఎంతో మందికి కంటిచూపు మెరుగుపరచడంలో దోహదపడటం అభినందనీయమన్నారు. శిబిరంలో డాక్టర్ మనోజ్, డాక్టర్ వందనములు 230 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 115 మంది కంటి శుక్ల ఆపరేషన్లకు అర్హులైన వారుగా గుర్తించినట్లు వారు తెలిపారు. అర్హులైన వారందరికీ పథకాన్ని శంకర కంటి వైద్యశాలలో ఉచితంగా అన్ని సదుపాయాలతో ఆపరేషన్లు చేయించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు ,సురేష్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ,చెన్నుపాటి వెంకటేశ్వరరావు ,లోయ శ్రీను, గ్రామస్తులు, వైద్యశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఎడ్ల బల ప్రదర్శన పోటీలు సాంకేతిక సహకారం అందించిన మన్సూర్ కు సత్కారం



**చిలకలూరిపేట జనవరి 25( అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో గత ఆరు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఘనంగా ముగిశాయి. మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సారథ్యంలో నిర్వహించిన ఈ పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఎన్టీఆర్ వర్ధంతి నుంచి లోకేష్ పుట్టినరోజు వరకు..

దివంగత నేత నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ప్రారంభమైన ఈ జాతర, నారా లోకేష్ జన్మదినోత్సవం నాటికి ముగిసింది. ముగింపు వేడుకల్లో భాగంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఈ పోటీలు చర్చనీయాంశంగా మారాయి.

## సాంకేతిక సహకారం అందించిన మన్సూర్ కు సత్కారం

ఈ పోటీలను ప్రజల చెంతకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన వీడియోలు, ఫోటోలు,సిటీ కేబుల్ లైవ్, యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం.పై మాధ్యమాల ద్వారా పోటీలను అద్భుతంగా కవర్ చేసిన మన్సూర్ సేవలను గుర్తించిన ప్రత్తిపాటి పుల్లారావు మరియు ఇంచార్జ్ డీఎస్పీ వి. హనుమంతరావు, ఆయనకు జ్ఞాపికను (మెమోంటోను) అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు, ఎడ్ల బల ప్రదర్శన నిర్వాహకుల చేతుల మీదుగా మన్సూర్ కి జ్ఞాపికలను అందజేశారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఓటరు దినోత్సవం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినీ ఓటు హక్కు కలిగి ఉండాలని మరియూ ఓటు నమోదు చేసుకుని వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటరు దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో విధ్యార్థులు,అధ్యాపకులు ఓటు హక్కు ప్రతి ఒక్కని హక్కు అని ప్రమాణం చేశారు ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వెంకటరమణ ఓటు హక్కు పై వివరించగా పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థికి ఆంధ్రా యూనివర్సిటీ టిమ్ సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపిక అయినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా తెలిపారు.యూనివర్శిటీ పరిధిలో నిర్వహించిన సెలక్షన్ లో తమ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన వెచ్చంగి ప్రియాంక ఆంధ్రా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపిక అయినట్టు తెలియజేసారు.

# చిన్న జాగ్రతలు పాటిస్తే పెద్ద ప్రమాధాలను నివారణ సాధ్యమే

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సూచనలు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ప్రధాన రహదార్లు, గ్రామీణ ప్రాంత రోడ్డు మలుపుల్లో వాహనాలు నడిపేవారు వేగం తగ్గించి చిన్న జాగ్రతలు పాటిస్తే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని సర్కిల్ ఇన్స్పెక్టర్ జనరల్ బి శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు డ్రైవర్లు తో అన్నారు. కొయ్యూరు మండల కేంద్రంలో ఆదివారం గుడ్లపల్లి సెంటర్ లో ఆటో డ్రివర్ల కు వాహన నిభందనలు,ప్రమాదాలకు గల కారణాలపై సూచించారు. ఆలాగే ఇక్కడ మండల కేంద్రమైన కొయ్యూరు లో జరిగే వారపు సంత లో సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు సందర్శించి పలు మారుమూల గ్రామల నుంచి వచ్చే వ్యాపారులు, యువకులు, ప్రజలకు వాహనాల నడిపే వారికి సంతలకు వచ్చే వారందరికి వాహన నిభందనలు,ప్రమాదాలపై తగిన సూచనలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనంతరం సి ఐ డ్రైవర్లు తో సమావేశమై ఇటీవల నిత్యం వాహనాల నియంత్రణ పద్ధతులు పాటించని కారణంగా, అతి వేగం ప్రయాణం చేసే వారితో అధిక ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలే అధికంగా ఉన్నట్టు గుర్తించామన్నారు. ప్రధానంగా రోడ్డు భద్రత పై వాహనాలను విధిగా పాటించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించటం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అని తెలిపారు.ఈ తనిఖీల్లో ఎస్ ఐ కిషోర్ వర్మ, ఏపి ఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇళ్లు దగ్ధం



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని నల్లగొండ పంచాయితీ శివారు కొత్తవీధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇక ఇల్లు దగ్ధమై పూర్తిగా కాలిపోయింది. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కొత్తవీధికి చెందిన సంపరి నూకరత్నం ఆదివారం ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్ళగా ఇంటి వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటి వద్ద ఎవరూ లేకపోవటం తో ఇళ్లు పూర్తిగా కాలి బూడిద అయినట్టు ఆమె తెలిపారు. ఈ ప్రమాదంలో దాదాపు ఇంటి సామాగ్రి, పిల్లల స్కూల్ సర్టిఫికెట్లు, ధాన్యం, ఇతర గృహోపకరమైన వస్తువులు పూర్తిగా కాలి బూడిద అయ్యినట్టు బాధితరాలు సంపరి నూకరత్నం తెలిపారు. ప్రమాధవశాత్తు చోటు చేసుకున్న ఈ సంఘటనలో ఇల్లుతో పాటు సర్వం కోల్పోయిన ఆమెకు ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

తహశీల్దార్ రాజ్?కుమార్.



**జి.మాడుగుల, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జి.మాడుగుల తహసిల్దార్ రాజ్?కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జి.మాడుగుల మండల కేంద్రంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రాంగణం నుంచి జి.మాడుగుల ప్రధాన కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కల్పించారు. ర్యాలీ సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై నినాదాలు చేశారు. ప్రధాన కూడలిలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు విలువను ప్రజలకు వివరించారు. ఓటు హక్కు వినియోగించడం ద్వారా మంచి పాలన సాధ్యమవుతుందని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని తహసిల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ రాంబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గౌరీ ప్రసాద్, మండల స్థాయి అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కడుపులో సుమారు 4.5 కిలోల ఫైబ్రాయిడ్ కణితి గడ్డలు శస్త్రా చికిత్స విజయవంతం..





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 25,(అఖండభూమి న్యూస్ ):** డోన్ పట్టణంలో ఆదివారం అరుదైన, సాహసోపేతమైన వైద్య ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని శిల్ప హాస్పిటల్?లో ప్యాపిలి మండలం ఊటకొండ గ్రామానికి చెందిన ఓ మహిళకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. మహిళ కడుపులో సుమారు 4.5 కిలోల ఫైబ్రాయిడ్ కణితి గడ్డలు ఉన్నట్లు వైద్య పరీక్షల్లో గుర్తించారు. అలాగే ఆమె దీర్ఘకాల రక్తహీనతతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. డాక్టర్లు మాధవ్ కృష్ణ, రమ్య శిల్పా ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. శస్త్రచికిత్స అనంతరం మహిళ ఆరోగ్యం మెరుగుపడుతోందని వైద్యులు తెలిపారు. మహిళలు శరీరంలో వచ్చే మార్పులు, దీర్ఘకాలిక నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలిగా శ్రీమతి గౌరు. చరితరెడ్డి ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమం

ముఖ్య అతిథులుగా.. బీ.సీ.జనార్ధన్ రెడ్డి మరియు ఎన్.ఎం.డి. ఫరూక్...



**నందికొట్కూరు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పటణం చాపిరేవుల రోడ్?లోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్?లో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలిగా శ్రీమతి గౌరు. చరితరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ యన్.యం.డి. ఫిరోజ్ మరియు కమిటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం ఘనంగా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు యన్.యం.డి. ఫరూక్,బీసీ జనార్ధన్ రెడ్డి,నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్?చార్జ్ మాండ్ర. శివానంద రెడ్డి,ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్?చార్జ్ గౌరు.వెంకటరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ.రాజశేఖర రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల. రాజశేఖర్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.పార్వతమ్మ, ఏపీ డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రభావంతో నాటక రంగం ప్రాభవం కోల్పోవడం బాధాకరం : ప్రత్తిపాటి

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం సంయుక్త సారథ్యంలో జరిగే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం గోడపత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించిన మాజీమంత్రి.



**చిలకలూరిపేట జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** కళల్ని ప్రోత్సహించాలన్న కళాకారులు, కళాభిమానుల ఆశయం అభినందనీయమని, ప్రజల సమస్యలే ఇతివృత్తాలుగా, వారి మనసు దోచేలా నాటకాలు ప్రదర్శించడంలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన సమాజాల్లో తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు 5 రోజుల పాటు గుంటూరులోని వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం కరపత్రాలు, గోడపత్రికలను మాజీమంత్రి ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు నాటకాలతో ప్రజల్ని జాగృతం చేసిన కళా సమాజాలు నానాటికీ ప్రాభవం కోల్పోవడం భాధాకరమైన అంశమన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో నాటికలు, నాటకాలు, క్రమక్రమంగా సినిమాలకు కూడా ఆదరణ తగ్గుతోందన్నారు. ఈ ధోరణి నేటితరానికి, సమాజానికి ఎంతమాత్రం మంచిదికాదని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. తెలుగుప్రజలు గర్వపడేలా నాటకాల నిర్వహణలో తనవంతు పాత్ర పోషిస్తున్న వారిలో యడ్లపాడు తెలుగు నాటక సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు ఒకరని ప్రత్తిపాటి చెప్పారు. భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గుంటూరులో బాలోత్సవాలు, నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్టు.... వాటికి ప్రత్యేక అతిథిగా ప్రత్తిపాటిని ఆహ్వానించినట్టు తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు తెలిపరు.

## బ్రాహ్మణ బంధువులకు రథసప్తమి శుభాకాంక్షలు.



**చిలకలూరిపేట జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడము జరిగింది. దాతల సహకారంతో రెండు బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ జరిగినది. కార్యక్రమానికి హాజరైన సభ్యులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ప్రతినెలా ఈ పంపిణీ కొనసాగించవలసిందిగా కోరారు. దానికి తమ వంతు సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు ఏకా మారుతీ రామ శర్మ , కార్యదర్శి రామచంద్ర మౌళి, పావులూరి శేషగిరిరావు,శనగల హనుమత్ శాస్త్రి,ఉదయగిరి శ్రావణ్ కుమార్, నారాయణం హనుమాచార్యులు, చావలి మల్లేశ్వర రావు, జి.పి.హెచ్ శాస్త్రి, సోమరాజు కిషోర్, పోతుకూచి ప్రసాద్,అలంగార్ మోహన్, ధూళిపాళ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## జానాలగూడెం గ్రామం బాధిత మాలల కుటుంబాలకు

పి.వి.రావు మాల మహానాడు నందికొట్కూరు తాలూకా కమిటీ భరోసా...

11మంది(ఇందులో ఇద్దరుమహిళలు) మాలలపై కూడ అక్రమంగా కేసు నమోదు..

9 మంది మాలలు రిమాండ్...

పివి రావు మాల మహానాడు నందికొట్కూరు తాలూకా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డి. వెంకటేష్ ఆధ్వర్యంలో...



**నందికొట్కూరు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పివి రావు మాల మహానాడు తాలుకా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డి.వెంకటేష్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం జానాలగూడెం గ్రామంలో ఉండే15 మాల కుటుంబాలు ఉన్నవి.అందులో 11మంది మాలలపై అక్రమంగా కేసు నమోదు చేసి,9మందిని రిమాండ్ చేయడం జరిగింది.ఇది చాలా బాధాకరమైన సంఘటన,దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రస్తుతం జానాలగూడెం గ్రామంలో మాల మహిళాలు చాలా భయభ్రాంతులతో, భయపడుతూ ఉంటున్నారు.జనాలగూడెం గ్రామం మాల15 కుటంబాలకు న్యాయం జరిగే వరకు పి.వి. రావు మాల మహానాడు, నందికొట్కూరు తాలూకా కమిటీ అండగా ఉంది అని భరోసా నీచ్చాము.ఈ కార్యక్రమంలోసింగరాజపల్లె సంపత్, ముసలమడుగు కదిరి.సుబ్బన్న, దాసు,చిమ్మె అంకన్న, పి.లింగాపురం, డి.శేఖర్, పెరుమాళ్ళ.మధు,చెరుకు. నడిపిన్నా,అరె రాజు,బత్తుల. మహేష్,తదితరులు పాల్గొన్నారు. జై భీమ్...జై మాల

## ఆంజనేయ స్వామి ఆకు పూజ కార్యక్రమంలో తాటిపర్తి



**యర్రగొండపాలెం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం నాడు యర్రగొండపాలెం లోని కోప్పుకొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంనందు రథ సప్తమి పర్వదినం సందర్భంగా ఆంజనేయ స్వామి వారి ఆకు పూజ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందా సాల్మన్ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తాటిపర్తి



**ఎర్రగొండపాలెం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వ దాడిలో అసువులు బాసిన వైకాపా కార్యకర్త సాల్మన్ పెద్దకర్మ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మందా సాల్మన్ గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అని ఆయన మీద కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామ బహిష్కరణ విధించటం జరిగిందని,దాదాపుగా 18 నెలలు గ్రామం బయటే ఉండటం బాధాకరం అన్నారు.సంక్రాంతి పండుగ అంటే అందరూ వారి వారి కుటుంబాలతో కలిసి సంతోషంగా జరుపుకునేటువంటి పండుగ అని అయితే అదే పండుగ రోజున మందా సాల్మన్ ను పొట్టన పెట్టుకుంది ఈ కూటమి ప్రభుత్వం అని,దీనిని ఖచ్చితంగా ప్రభుత్వ హత్య గానే పరిగణించాలన్నారు.ఎవరైతే పోలీసులు ఈ సంఘటనలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నారో వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.అంతేకాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మందా సాల్మన్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఫోరమ్ ఫర్ ఆర్టీఐ మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా మూడమంచు పెద్ద బ్రహ్మయ్య.



**యర్రగొండపాలెం,మార్కాపురం జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఫోరమ్ ఫర్ ఆర్టీఐ అధ్యక్షుడిగా యర్రగొండపాలెం పట్టణానికి చెందిన మూడమంచు పెద్ద బ్రహ్మయ్య ఎంపికయ్యారు.అమరావతిలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆర్టీఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కెపి జైన్ అధికారికంగా పెద్ద బ్రహ్మయ్యను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పెద్ద బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రాంతీయ స్థాయిలో ఆర్టీఐ కార్యకలాపాలను బలోపేతం చేసే దిశగా సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని వివరించారు.ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేస్తానని అన్నారు.సామాజిక,చట్టపరమైన నిబంధనలను ఉపయోగించుకోవడంలో సామాన్య ప్రజలకు ఒక బలమైన గొంతుకగా ఉంటామని చెప్పారు.ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పెద్ద బ్రహ్మయ్యను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# కంబాల శ్రీనివాసరావుకు డొక్కా సీతమ్మ స్మారక అవార్డు





**గోకవరం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావుకు ప్రతిష్ఠాత్మక శ్రీమతి డొక్కా సీతమ్మ స్మారక అవార్డు లభించింది. సూర్య పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఈ అవార్డును ఘనంగా ప్రదానం చేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోకవరం గ్రామ శివారులో నూతనంగా నిర్మాణంలో ఉన్న సూర్య దేవాలయం వద్ద సూర్య పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌర హోమం, అన్నదాన కార్యక్రమాల్లో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ఆయనకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రతి నెల అనేక మంది పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ వారి ఆకలి తీరుస్తున్న సేవలను గుర్తించి, ట్రస్ట్ సభ్యులు వేద పండితుల ఆశీర్వాదాలతో కంబాల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించి డొక్కా సీతమ్మ స్మారక అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సూర్య పీఠం ట్రస్ట్ సభ్యుడు తోట సాయిబాబు మాట్లాడుతూ, కంబాల శ్రీనివాసరావును కలియుగ దాన కర్ణుడుగా అభివర్ణించారు. ఆనాటి డొక్కా సీతమ్మ ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరి కడుపు నింపినట్లే, నేటి కాలంలో కంబాల శ్రీనివాసరావు అనేక మంది పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ, ప్రతి నెల వారి ఇంటి వద్దకే ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సహాయం కోసం వచ్చిన వారికి ఎప్పుడూ లేదనకుండా ముందుకు వచ్చే గొప్ప మనసున్న వ్యక్తి అని ప్రశంసించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం నడుం బిగించి పనిచేస్తూ, ఆలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేశారని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చడం, నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి విశేష సేవలను గుర్తించి డొక్కా సీతమ్మ స్మారక అవార్డును ఆయనకు ప్రదానం చేసినట్లు తెలిపారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజల సేవే తన జీవిత లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అవసరమైతే ప్రజల మేలు కోసం ఎన్ని కోట్లు ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ సందర్భంగా సూర్య పీఠం ట్రస్ట్ సభ్యులు, ఆలయ నిర్వహకులు తోట సాయిబాబు తదితరులను ఆయన అభినందించారు. అలాగే రథసప్తమి సందర్భంగా ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సూర్య పీఠం ట్రస్ట్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ చే బహుమతులు పొందిన రైన్ బౌ స్కూల్ విద్యార్థులు.



**యర్రగొండపాలెం, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా యర్రగొండపాలెం మినీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, మండల తహసీల్దార్ మంజునాథరెడ్డి, మండల విద్యాశాఖాధికారులు పి ఆంజనేయులు, మల్లునాయక్ లు పాల్గొన్నారు. ఓటర్ల దినోత్సవ సందర్భంగా నా భారతదేశం-నా ఓటు అనే అంశంపై వ్యాస రచన మరియు డిబేట్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వ్యాస రచన పోటీలో ప్రథమ స్థానం పొందిన ఎన్ పవన్ మరియు డిబేట్ పోటీలో ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని వి. నేత్రారెడ్డిలకు జాయింట్ కలెక్టర్ బహుమతులు ప్రధానం చేసి అభినందనలు తెలియజేసారు. బహుమతులు పొందిన ఇరువురు విద్యార్థులు పట్టణంలోని రైన్ బౌ స్కూల్ విద్యార్థులు కావడం అభినందనీయం అన్నారు.

## బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని దివ్యశ్రీకు అధికారులు అభినందనలు



**యర్రగొండపాలెం జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని ఎర్రగొండపాలెం మండల స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ద్వితీయ స్తానం లో నిలిచిన బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని వి.దివ్యశ్రీ ను వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ,ఎర్రగొండపాలెం మండల తహసీల్దార్ మంజునాథ్ రెడ్డి,ఎర్రగొండపాలెం విద్యాశాఖాధికారులు ఆంజినేయులు,మల్లునాయక్ లు మెమెంటో తో సత్కరించి అభినందించారు.ఆదివారం 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎర్రగొండపాలెం బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్యనారాయణ మంజునాథ్ రెడ్డి పాల్గొని వ్యాస రచన పోటీల్లో మండల స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన 8వ తరగతి విద్యార్థిని దివ్యశ్రీకు బహుమతి అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని,విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణతో చదువుకొంటూ ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని దాని విలువను తల్లిదండ్రులకు తెలియజేసి ప్రజాస్వామ్యంను విజయవంతం చెయ్యడంలో ముఖ్య పాత్రను పోషించాలని అన్నారు.వ్యాసరచనలో అద్భుత ప్రతిభను చూపి మండల స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన దివ్యశ్రీ ను బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప అభినందించారు.

## మా రాయలసీమ, మా ఆంధ్రప్రదేశ్ కోసం పార్లమెంట్ లో పోరాడుతా

కనుమరుగు అవుతామన్న భయం తో ఎలాంటి సబ్జెక్ట్ లేకున్నా మీడియా ముందుకు వైసీపీ...

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి



**నందికొట్కూరు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** మా రాయలసీమ, నా ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేయాలని, అవసరమైన నిధుల విడుదల కోసం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పోరాడుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం అమరావతిలోని ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ ఎంపీ లతో సమావేశం జరిగింది. ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువ నిధులు విడుదల అయ్యేలా పార్లమెంట్ సభ్యులు వ్యూహాత్మకంగా,కలిసి కట్టుగా పనిచేయాలని టీడీపీ ఎంపీ లకు సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మా రాయలసీమ, మా ఆంధ్రప్రదేశ్ కోసం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పోరాడుతా అన్నారు. రాయలసీమకు వైసీపీ, జగన్ చేసిందేమిలేదని, ఈ రోజు రాయలసీమలో నీరు పరుతుందంటే అది తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్ టీ ఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే అని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. సీఎం చంద్రబాబు సలహా, సూచనల ప్రకారం పార్లమెంట్ లో పోరాడుతాం అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేసి రైతులను ఆదుకునేందుకు పార్లమెంట్ లో నిధుల కోసం పట్టుపడుతా అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పై మాట్లాడే అర్హత వైసీపీకీ లేదన్నారు.

## క్రిష్ణగిరిలో జాతీయ ఓటర్ దినోత్సవం




**క్రిష్ణగిరి జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో తాసిల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు. ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి తాసిల్దార్ రాజేష్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రధాన కూడలి లో జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ గ్రామ పంచాయతీ పరిధిలో ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, పోలింగ్ బూత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లల చెరువులో మెగా ఉచిత వైద్య శిబిరం



ప్రజల ఆరోగ్యమే మా ఆనందం...

200 మందికి పైగా రోగులకు ఉచిత వైద్య సేవలు

సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ .....





**పుల్లల చెరువు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల కేంద్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని సాధన హై స్కూల్ ప్రాంగణంలో కాసుల రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ మణికంఠ సురేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వృద్ధులు, పిల్లలు, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని ఆయన సూచించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు డాక్టర్ మణికంఠ సురేష్, డాక్టర్ మృదుల తేజస్విని తదితరులు పాల్గొని రోగులను సమగ్రంగా పరీక్షించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్త హీనత, షుగర్, థైరాయిడ్,జీర్ణ సంబంధిత వ్యాధులు, పిల్లల ఆరోగ్య సమస్యలు వంటి అనేక వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి 200 మందికి పైగా రోగులు హాజరై వైద్య సేవలు పొందారు. తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించి అవసరమైన సలహాలు, చికిత్సలు పొందడంతో రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పలువురు తెలిపారు.అనంతరం శిబిర నిర్వాహకులు కాసుల రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య సేవలను మరిన్ని గ్రామాల్లో నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన వైద్య సిబ్బంది, ఆర్య సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించిన డిప్యూటీ తాసిల్దార్.... ఎంపీడీవో మరియాదాస్.




**పుల్లల చెరువు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం స్థానిక కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఆదివారం తాసిల్దార్ కార్యాలయం నుంచి డిప్యూటీ తాసిల్దార్ ఎంపీడీవో మరియదాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్, ఎంపీడీవో మరియదాస్ మాట్లాడుతూ ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు అనంతరం కేజీబీవీ నుండి మెయిన్ రోడ్డు వరకు విద్యార్థులు అధికారులు కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం పుల్లల చేరు బస్టాండ్ లో మానవహారం చేసి వాటర్లచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది గత కొన్నేళ్లుగా ఓటు వేసిన సీనియర్ సిటిజన్స్ కు పూలమాలతో సత్కరించి వారు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం 18 ఏళు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని వాటి గురించి అందరూ వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఎంపీడీవో మరియదాస్, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శిగా సగినేల.రమణ ప్రమాణ స్వీకార మహోత్సవం..



**నందికొట్కూరు జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పట్టణంలోని చాపి రేవుల రోడ్డులో యస్.ఆర్.ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శిగా సగినేల రమణ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి నారా. లోకేష్ బాబు ఆశీస్సులతో నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మండ్రా. శివానందరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షురాలి గౌరు.చరితరెడ్డి మరియు నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ గౌరు. వెంకటరెడ్డి మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయసూర్య వారి యొక్క ఆశీస్సులు, సహకారాంతో నన్ను నమ్మి నాకు ఈ బాధ్యత ఇచ్చినందున వారందరికీ అయన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా నేను ఎల్లప్పుడూ వారి యొక్క అడుగుజాడల్లో పార్టీకి చెడ్డ పేరు రాకుండా తెలుగుదేశం పార్టీ కోసం నా వంతు కృషి చేస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

అఖండ భూమి

సోమవారం 26-01-2026

# తాసిల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

నా ఓటు నా హక్కు అనే భావనతో ప్రతి ఒక్కరూ ఎన్నికలలో పాల్గొనాలి....

తాసిల్దార్ ప్రదీప్....

ఓటర్లతో సామూహిక ప్రతిజ్ఞ చేయించిన తహసిల్దార్....

**రాజపేట జనవరి 25. అఖండ భూమి న్యూస్** జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట తాసిల్దార్ వల్లపు ప్రదీప్ ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. స్థానిక గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల పైగా ఈ ర్యాలీని చేపట్టారు. శ్వేత వర్ణ దుస్తులు, టోపీలు ధరించి, లకార్డులతో నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు, జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వర్తక వ్యాపారులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉద్యోగులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, లెక్చరర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనగా జాతిపిత




మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద మానవహారంతో సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రతి మాట్లాడుతూ ఓటు హక్కు మనకు రాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది, శక్తివంతమైనదని చెప్పారు. ఓటు




హక్కును వినియోగించుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కుతో మంచి నాయకుని ఎన్నుకొని, దేశ భవిష్యత్తును నిర్మించుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పల్లెపాటి నరసింహులు, ఏపీఎం బొమ్మ మురహరి, జర్నలిస్టులపురం అధ్యక్షులు ఉప్పల రమేష్, అంగన్వాడీ టీచర్లు పార్వతి, భారతి, చంద్రకళ, విద్యార్థులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

# ఆర్మూర్-బాల్కొండ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

-మహేష్ కుమార్ గౌడ్ గారు..

-కాంగ్రెస్ తోనే తెలంగాణ అభివృద్ధి-ఉత్తమ్ కుమార్ రెడ్డి..

-ఆర్మూర్ అభివృద్ధే మా లక్ష్యం- వినయ్ కుమార్ రెడ్డి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్ పట్టణంలో క్లాసిక్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఆర్మూర్--బాల్కొండ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి, బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవెర్తి అనిల్,పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్,రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రధాన లక్ష మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు. మహేష్ గౌడ్, ఉత్తమ్?కుమార్ రెడ్డి సహకారంతో ఆర్మూర్?కు అవసరమైన నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తామని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసే నాయకులకే కాంగ్రెస్ పార్టీ టికెట్లు వస్తాయని అన్నారు.బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవెర్తి అనిల్, బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ మాజీ కార్యకర్తలకు, ప్రజల్లో ఉండే నాయకులకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిబద్ధతతో పనిచేసిన వారికే న్యాయం జరగాలని అన్నారు.పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టికెట్లు కొత్తవారికీ, పాతవారికీ రెండింటికీ వస్తాయని తెలిపారు. ఆర్మూర్ కాంగ్రెస్?కు బలమైన అడ్డా అని, ఇక్కడ నుంచి కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని అన్నారు. ఉన్న ఎమ్మెల్యే ఎవరో తనకు తెలియదని వ్యాఖ్యానిస్తూ, వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆర్మూర్?ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రుణమాఫీ, రైతు బోనస్ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని అన్నారు. పార్టీ టికెట్లు ప్రజల్లో ఉండే వారికే ఇస్తామని, నాయకులతో కాదు ప్రజలతో ఉండాలని సూచించారు. బీ--ఫారమ్?లు నేరుగా అభ్యర్థుల ఇంటికే వస్తాయని తెలిపారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్--బాల్కొండ నియోజకవర్గాలను కలిపి ఈ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ రెండు నియోజకవర్గాల్లో తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్?కు గొప్ప చరిత్ర ఉందని, ఈసారి ఆర్మూర్?లో కాంగ్రెస్ పార్టీ క్లిన్? స్వీప్ చేస్తుందని అన్నారు. సునీల్ రెడ్డి గారి నాయకత్వంలో 12 మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్





ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి గారు , ఎమ్మెల్సీ వెంకట్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకోవాలి



ఆర్మీ అధికారుల పిలుపు...

**ఆలేరు జనవరి 25. (అఖండభూమి న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవర్చుకొని, దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆర్మీ అధికారులు నయా సుబేదార్ మగ్గం మారుతి, మూర్తి, ఉమేష్ లు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆలేరు, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట, దేవరపల్లి ఉన్నత పాఠశాలలకు చెందిన కాడేట్లకు పదో ఎన్సిసి వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ




రింగుకు సంబంధించిన ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ఉత్తమ లక్షణాలు గల యువతను తయారు చేసేందుకు ఎన్సిసి ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం పరుచుకుంటే భావి జీవితానికి బంగారు బాట పడుతుందని అన్నారు. ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం లాంటి ఎన్నో విషయాలు ఎన్సిసి ద్వారా విద్యార్థులకు అలవాటు పడతాయని తెలిపారు. తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఏదైనా సాధిస్తామని నమ్మకం పెరుగుతుందని చెప్పారు. దేశం కోసం పనిచేయాలనే ఆలోచన విద్యార్థులకు కలుగుతుందని వివరించారు. రెండు సంవత్సరాల శిక్షణ అనంతరం నిర్వహిస్తున్న ఈ పరీక్షకు సంబంధించిన కాడేట్ల వివరాలను పరీక్షించిన అనంతరం విద్యార్థులకు శారీరక, రాత పరీక్షలు నిర్వహించారు. ఈ సైనిక విభాగానికి సంబంధించిన డ్రిల్, పరేడ్, వాయిదాల వినియోగం శిక్షణ, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాలలో రాత పరీక్షలు నిర్వహించారు. శారీరక విభాగంలో 99 మంది విద్యార్థులకు వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని ఈ సందర్భంగా పరీక్షించారు. ఈ పరీక్షలు స్థానిక ఎన్సిసి అధికారులు, ప్రిసైడింగ్ అధికారి చూడాల వెంకటేష్, ఫస్ట్ అధికారి బాలారెడ్డి, థర్డ్ అధికారి కృష్ణ, సిపిఓ నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో 10వ తెలంగాణ ఎంపీసీ బెటాలియన్, వరంగల్ అధికారులు, సీనియర్ కాడేట్లు వినయ్, మనోజ్, శ్రీరామ్, శ్రీశాంత్, భరత్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు....

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టని వారిపై చర్యలు తీసుకోవాలి

**జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి ప్రతినిధి జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, వాంకిడి మండలం. లో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతు గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటం పెట్టకుండా జాతీయ జెండా ఎగుర వేయడం,జెండా వందన చేసే వారి పై కఠిన చర్యలు తీసు కోవాని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,దళిత,గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,రేగుంట కేశవ్ రామ్ మాదిగ,అంబేద్కర్ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, పలువురు దళిత నాయకులు మాట్లాడారు.కొంతమంది ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలల్లో అంబేద్కర్ చిత్రపటం పెట్టకుండా గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపు కొంటున్న విషయం తమ దృష్టికి వచ్చినదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనూ, ప్రజా ప్రతినిధులు సైతం మాత్మ గాంధీ ఇతర నాయకుల చిత్రపటాలు పెట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబాసాహెబ్ చిత్రపటాన్ని పెట్టడం లేదని వారు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల 18 నెల 11 రోజులు అష్ట కష్టాలు పడి తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసి భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని అందించి నా మహనీయుని చిత్రపటం పెట్టకపోవడం భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడమే అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ సారి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి అవమానం జరిగితే సహించే లేదని,అలాంటి వారిపై చర్యలు తీసుకొనే వరకు నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు వారు



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా యువన సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, బీఎస్పీ జిల్లా నాయకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ ఉప్రే,కోశాధికారి నాగ్ సేన్ ఉప్రే లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జై శ్రీరామ్ ఫౌండేషన్



**రాజపేట జనవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన శ్రీరాముల ఎల్లమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం నాడు ఎల్లమ్మ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు దాచేపల్లి రాజు, కోయ మధు, గాండ్ల నర్సింగరావు, చింతల కృష్ణ, కుమ్మరి లక్ష్మణ్, సాధనబోయిన శంకర్, ఎర్ర గోకుల వినోద్, చిగుళ్ల బీరప్ప, సంగేమ్ వేణు, దోమల అంజి, దేశపాండి ప్రసాద్, సట్టు నాని, చింతల సాయి, మల్యాల భరత్, గుర్రం పాండు, కాలనీవాసులు కృష్ణ, సాయి, ప్రవీణ్, ఖాజా, రాజు, ప్రశాంత్, గణేష్, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## సకలము నాదే సర్వము నేనే అంటూ



**జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** వికల కకలమై ఆగమాగం తిరుగుతూ డబ్బు సుడిగుండం లో పడి చెట్టు చేమలు నాశనం చేస్తూ ప్రాణవాయువు కోసం ప్రాకులాడుతున్నాం అడవులన్నీ హరించి పకృతి గుండెలో గునపాల్ని దించి ఎత్తైన భవన నిర్మాణాలు చేపడుతు మృత్యువుకు స్వాగతం పలుకుతున్నాం నేలమ్మ రెప్పల నుండి జారిన రుధిర కన్నీటి చుక్కలతో నా కలం తడిసి అడవులను వృక్షాలను అంతం చేసిన మనకు బ్రతుకే హక్కు నీ కెక్కడదని అడగమంటుంది పకృతి మాత మనుషులు చేసిన దుస్సాహస వికృత చేష్టలకు రుతుపవనాలు కనుమరుగై పోతున్నాయి స్వలాభ ముసుగులో మనం చేస్తున్న చేష్టల వల్ల బావితరాల బ్రతుకులు కనుమరుగై పోతున్నాయికాలుష్యాన్ని పెంచి పోషిస్తున్న మనల్ని భగ్గున మాడి మసైపోపోతారని హెచ్చరిస్తున్నది పకృతి మాత చిరు మొక్కను పెంచితే చిరకాలం నీడనిస్తూ కుటుంబానికి సమాజానికి నీడై నిలుస్తుంది పకృతిని పది కాలాలు కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరుకుంటూ

**రచన:** మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218

## శ్రీ కిష్టప్ప ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం -- పగిడ్యాల జాతరలో పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి హామీ





**గండీడ్. జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండలం పగిడ్యాల గ్రామంలో సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ కిష్టప్ప జాతర మహోత్సవంలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ముందుగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే, పగిడ్యాల గ్రామానికి కిష్టప్ప ఆలయం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినదని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాల కల్పన, మౌలిక వసతుల విస్తరణకు సంబంధించి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేసి అందజేయాలని కోరారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయించేందుకు తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని, ఆలయ అభివృద్ధికి ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.కిష్టప్ప జాతర గ్రామంలో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందించే పండుగగా నిలుస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇలాంటి సంప్రదాయ వేడుకలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల ప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను ఘనంగా నిర్వహించారు.

## అమ్మవారి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే అయిలయ్య





**యాదగిరిగుట్ట జనవరి 25.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి పండుగ వేడుకలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సంప్రదాయాలు, సంస్కృతులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

**రాజపేట జనవరి 25. (అఖండభూమి న్యూస్):** జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఆదివారంనాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పాముకుంట గ్రామంలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగ నరేష్, బి ఎల్ ఓ లు రాపోలు శాంత, బత్తిని కృష్ణలీల, వార్డు సభ్యులు రంగ నరేష్, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....




## జిల్లా కలెక్టర్కు రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారం




**ఆలేరు జనవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు విభాగంలో అవార్డును అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లా పురస్కారాన్ని ఆయన రవీంద్రభారతిలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా ప్రజలందరి కృషివలనే ఈరోజు జిల్లాకు అవార్డు దక్కిందని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు....

## సొంతగూటికి పండిత్ ప్రేమ్

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మహేష్ కుమార్ గౌడ్..

-వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో రథసప్తమి రోజు కాంగ్రెస్ లో చేరిక..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 25 (అఖండ భూమి న్యూస్) :** ఆర్మూర్, త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 32వ వార్డు నుండి గెలిపించాలని సంకల్పంతో రథసప్తమి (సూర్య జయంతి) రోజు సెంటిమెంట్ తో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో పండిత్ ప్రేమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి మహేష్ కుమార్ గౌడ్ ఆహ్వానించారు.2001 లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీగా, మున్సిపాలిటీ ఏర్పాటయ్యాక 2008లో,2014లో కాంగ్రెస్ పార్టీ నుండి రెండుసార్లు కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తో సన్నిహితంగా ఉండేవారు. ఆ తరువాత బిఆర్ఎస్ పార్టీలో చేరి 9 సంవత్సరాల పాటు సీనియర్ నాయకుడిగా పార్టీకి సేవలందించారు. మళ్లీ ఆదివారం రోజు సొంత గూటికి చేరారు. 32వ వార్డుకు బీసీ జనరల్ రావడంతో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేయడానికి సై అంటున్నారు.

## ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతోనే బరిలో

29వ డివిజన్ లో పోటీ చేస్తున్న చదలవాడ సూరి

ప్రజలనుంచి విశేష జనాదరణ...



**కొత్తగూడెం టౌన్, జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నా డివిజన్లోని ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని... గత పాలకులు చేసిందేమి లేదని, మీకు న్యాయం చేయాలనీ,మీ అందరికి అందుబాటులో ఉంటానని చదలవాడ సూరి విజ్ఞప్తి చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న 29వ డివిజన్ ప్రతి ఒక పార్టీ నుంచి ఒక అభ్యర్థి నిలబడతారు.అందులో గతంలో పోటీ చేసినటువంటి మాజీ కౌన్సిలర్స్ కూడా కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కాబట్టి 29వ డివిజన్ ప్రజలు... గతంలో మాజీ కౌన్సిలర్స్ జనాలని ఎంత పీడించుకొని తిన్నారనేది మీ అందరికీ తెలిసిన విషయమే... కొత్త మీటర్ పెట్టాలంటే 20,000 రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. అలాగే ఇంటి నెంబర్ కావాలంటే 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకు వసూళ్లు చేశారు క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలన్నా ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా 2000 నుంచి 5000 వరకు వసూళ్లు చేశారని ఆరోపించారు. ఎక్కడా కూడా గత వార్డు ప్రజలకు ఇప్పుడు డివిజన్ అయింది కాబట్టి డివిజన్ ప్రజలకు అన్యాయమే జరుగుతుంది తప్ప ఎక్కడ న్యాయం జరిగినట్టు,బాగుపడటం లేదు 29వ డివిజన్ ప్రజలను మళ్లీ మోసం చేయడానికి వస్తున్న ప్రజా ప్రతినిధులు ఎవరు అయితే మనకి న్యాయం చేస్తారు అని గుర్తించే వారికే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించినటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి ప్రజలందరికీ ఓటు అనే ఆయుధం అందించారు. దానిని మనం ఆలోచన చేసి మనకి ఎవరైతే న్యాయం చేస్తారో అని చూసుకొని ఎవరైతే డబ్బులు అడగకుండా మనకు పని చేస్తారని,ఓటుని సరైన వ్యక్తికి వేయాలని 29వ డివిజన్ ప్రజలందరినీ కోరుకుంటూ మరొక్కసారి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

సోమవారం 26-01-2026

# సింగరేణి పద్మావతి గనిని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**కొత్తగూడెం,జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి పద్మావతి గని 5-ఇంక్లైన్ భూగర్భ గనిని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి స్వయంగా సందర్శించారు.భూగర్భ గనిలోకి దిగిపోయి మైన్ విజిట్ నిర్వహించిన మంత్రి, అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ,భద్రతా చర్యలు,కార్మికుల పని పరిస్థితులను నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా గనిలో అమలు చేస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ఉత్పత్తి సామర్థ్యం పెంపుదల,గని నిర్వహణ విధానాలపై సింగరేణి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్మికుల భద్రతే కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని,గనుల్లో ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.మైన్ విజిట్ అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,సింగరేణి సంస్థ దేశానికి గర్వకారణమని కొనియాడారు.బొగ్గు ఉత్పత్తిలో మరింత పురోగతి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.అలాగే కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు, గని అధికారులు,భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 26 జనవరి రోజు జీవహింస చేస్తే కఠిన చర్యలు

-హెచ్చరించిన భీంగల్ కమిషనర్..


MUNCIPAL COUNCIL, BHEEMGAL
H.No. 4-118, Old bustand, BHEEMGAL, Dist: Nizamabad -503 307 (T.S.)
పురపాలక సంఘ కార్యాలయము - భీమ్‌గల్,
నోటీస్
ఇందు మూలముగా సమస్త మటన్ సెంటర్స్, చికెన్ సెంటర్స్, మరియు దాబా హోటళ్ల యజమానులకు, వైన్స్ యజమానులకు, కుకింగ్ సెంటర్ల యజమానులకు తెలియజేయునది ఏమనగా తేదీ: 26.01.2026 సోమవారము రోజున "గణతంత్ర దినోత్సవము" సందర్భముగా జీవహింస చేయరాదు. జీవహింస చేసినచో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకొనబడును మరియు కేసులు నమోదు చేయబడును.
Commissioner

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 26 జనవరి గణతంత్ర దినోత్సవం రోజు భీంగల్ మున్సిపల్ పరిధిలో మటన్, చికెన్ సెంటర్స్, దాబా హోటల్లో యజమానులు, ఆర్డర్ మెస్, వైన్స్ షాప్ యజమానులు మున్సిపల్ చట్టాన్ని ధిక్కరించి జీవహింస చేసిన, వైన్స్ యజమానులు మద్యం అమ్మిన మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని కమిషనర్ గోపు గంగాధర్ హెచ్చరించారు.

# ప్రజల సమస్యలను తీర్చడమే ఈ.ఎల్.వి ఫౌండేషన్ లక్ష్యం...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ నాంపల్లి మండలం జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నాంపల్లి మండలం దామెర గ్రామంలోని సాగర్ నీటి పైపు లైన్ పగిలి గ్రామస్తులంతా కలుషితమైన నీటిని త్రాగుతున్నారని తెలియటంతో తక్షణ సహాయంగా పైపు లైన్ మార్పిడి కోసం 81,295/- రూపాయల చెక్ ను దామెర గ్రామ సర్పంచ్ శోభ సహాదేవ్ కు అందించిన ఈ?.ఎల్?.వి ఫౌండేషన్ చైర్మన్ ఈ.ఎల్.వి భాస్కర్,మరియు ఈ?.ఎల్?.వి ఫౌండేషన్ సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.. దామెర గ్రామస్తులు వారికి ధన్యవాదాలు తెలిపారు...

# షోరూంలోనే రిజిస్ట్రేషన్ నేటి నుంచే అమల్లోకి...!

**ప్రతినిధి కురుపాటి గణేష్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** వాహనాల రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీసుల చుట్టూ తిరిగే తిప్పలు నేటితో ముగియనున్నాయి..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'డీలర్ పాయింట్ రిజిస్ట్రేషన్' విధానం నేటి నుంచి అమల్లోకి వస్తోంది,నిన్న మాదాపూర్లో చేసిన ట్రయల్ రన్ సక్సెస్ అయ్యింది..ఇకపై బండి కొన్న షోరూమ్లోనే ఫొటోలు, డాక్యుమెంట్లు ఆన్లైన్లో అప్లోడ్ చేసి అక్కడికక్కడే నంబర్ పొందొచ్చు..ఆర్సీ నేరుగా ఇంటికే పోస్టులో వచ్చేస్తుంది..

# యూరియా స్లాట్ బుకింగ్ ను మండలాల వారీగా అమలు చేయాలి : కళ్ళెం సురేందర్ రెడ్డి...!



**చండూరు మండలం జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా స్లాట్ బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు (తెలంగాణ ఉద్యమకారులు) కళ్ళెం సురేందర్ రెడ్డి కోరారు. శనివారం ఆయన చండూరు లో మాట్లాడారు. స్లాట్ బుకింగ్ జిల్లా వ్యాప్తంగా ఇవ్వడంతో యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సకాలంలో పంటకు యూరియా అందించని ఎడల దిగుబడి కూడా తగ్గుతుందని తెలిపారు. తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత సర్వర్ కూడా సరిగా రావడం లేదని, వారికి రవాణా ఖర్చులు, పని దినాలు కూడాను చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాట్ విధానం మండలాల వారిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు..

# పరిగి చత్రాజి హాస్పిటల్ లో నూతన ఐ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి. జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** పరిగి పట్టణంలోని చత్రాజి హాస్పిటల్?లో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి వైద్య విభాగం ఐ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్లినిక్?ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో చత్రాజి హాస్పిటల్?లో ఐ కేర్ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కంటి ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమని, ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకుంటే అనేక కంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ వైద్యులు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతన ఐ కేర్ క్లినిక్ ద్వారా కంటి పరీక్షలు, చికిత్సలు, సలహాలు అందించనున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించింది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు కోరారు.

# పరిగిలో చత్రాజీ ఐ కేర్ క్లినిక్ ప్రారంభం

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి




**పరిగి. జనవరి 25. (అఖండ భూమి న్యూస్) :** పరిగి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రాజీ ఐ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి క్లినిక్?ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం క్లినిక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. తదుపరి చత్రాజీ ఐ కేర్ క్లినిక్ యాజమాన్యం ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేసిన గొప్ప కమ్యూనిస్టు నాయకులు బాలయ్య

విప్లవ విజయవంతం కోసం దృఢంగా విశ్వసించిన బాలయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్దాం....

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ పిలుపు....



**యాదగిరిగుట్ట జనవరి 25. (అఖండభూమి న్యూస్):** పీడిత ప్రజల విముక్తి కోసం, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేసినప్పుడే అమరవీరుల ఆశయాలను నిజం చేసిన వారం అవుతామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన కళ్లెం బాలయ్య 11వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ శివారులోని ఆయన స్మారక స్థూపం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి మోటే అంజయ్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ నాయకులతో కలిసి బాలయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన సాగిన మహత్తర పోరాటంలో అనేకమంది వీర యోధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజా ఉద్యమాలలో సమిధులు అయ్యారని అన్నారు. అమరవీరులుగా నిత్యం వారు ప్రజలకు వెలుగును అందిస్తున్నారని చెప్పారు. ఆ వెలుగు జ్యోతులలో కళ్లెం బాలయ్య ఒకరు అని తెలిపారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి, నిబద్ధత, నిస్వార్థం, నిజాయితీకి మారుపేరుగా బాలయ్య నిలిచారని గుర్తు చేశారు. విప్లవం పట్ల దృఢమైన విశ్వాసంతో ఆయన ప్రజలను చైతన్యవంతం చేసి, అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారని వివరించారు. కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల జీవితాలను దుర్భరం చేయడానికి కంకణం కట్టుకున్నదని ఆరోపించారు. ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కార్మికుల హక్కుల కోసం ఉపయోగపడుతున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి, కార్మికులను బానిసలుగా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నూతన కార్మిక చట్టాల అమలుతో దేశ కార్మిక వర్గం భవిష్యత్తు అంధకారమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే కనీస నైతిక హక్కు, వేతనాల కోసం పోరాడే హక్కు, సమ్మె హక్కు, సౌకర్యాల కోసం పోరాటాలు చేసే హక్కు, వేతనాల పెంపు కోసం పోరాటాలు చేసే హక్కులతో పాటు కార్మిక వర్గం సర్వహక్కులను కోల్పోతుందని అన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల త్యాగాల వలన ఏర్పడిన ఎనిమిది గంటల పని హక్కును సైతం బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల అమలుతో 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆరోపించారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలో అమలులోకి వచ్చిన నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలలో భాగమే మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్లు అని గుర్తు చేశారు. వాటి పర్యవసానమే శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు, క్యాజువల్ కార్మికులను నియమిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల పేదలకు జీవనోపాధిని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయబోనుకున్న మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం వికసిత భారత్ జి రామ్ జి పేరుతో నూతనంగా తీసుకువచ్చిన పథకం రాబోయే కాలంలో కరువు (ఉపాధి పని) రద్దుచేసి, వ్యవసాయ కూలీల బతుకులపై దెబ్బ కొట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నారని వివరించారు. అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సీనియర్ నాయకులు కారింగుల స్వామి, చీరబోయిన కొమురయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొంగర సాయిరాం, కళ్లెం బాలయ్య కుమారులు శ్రీను, మనవరాలు కవిత, తదితరులు పాల్గొన్నారు...

# రథసప్తమి సందర్భంగా అనంతగిరిపై వెంకటేశ్వర స్వామి ఆలయ శుద్ధి కార్యక్రమం



సుమారు 200 మంది హిందూ బంధువుల పాల్గొనడం



**మహబూబ్ నగర్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** విశ్వహిందూ పరిషత్ పాలమూరు జిల్లా ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్?నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలోని పల్లెగుట్ట (అనంతగిరి)పై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో శుద్ధి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రథసప్తమి రోజున సూర్యభగవానుడు తన గమనాన్ని ఉత్తర దిశ వైపు మార్చుకుంటాడని, ఈ మహిమాన్వితమైన రోజున ఆలయ శుద్ధి, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించడం శుభ సూచకమని విశ్వహిందూ పరిషత్ నేతలు పేర్కొన్నారు. గత నెల 25వ తేదీన ఆలయంపై జరిగిన అపచారం నేపథ్యంలో కేసు నమోదు కాగా, ఈ సందర్భంగా అశుద్ధమైన ప్రదేశాన్ని గోపూజ నిర్వహించి, గోమూత్ర ప్రోక్షణతో సంపూర్ణంగా శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో జీర్ణావస్థలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పునఃప్రతిష్ట చేయాలని, భవిష్యత్తులో ఇక్కడ భవ్యమైన ఆలయ నిర్మాణంతో పాటు గోశాల ఏర్పాటు చేయాలని సంకల్పించారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఇచ్చిన పిలుపు మేరకు చిన్నచింతకుంట, అదిలాపురం, లక్ష్మీదేవపురి, ఉంద్యాల గ్రామాల నుంచి సుమారు 200 మంది హిందూ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో శృంగేరి పీఠ అస్థాన కవి, యువరత్న బిరుదాంకితులు కవిబ్రహ్మశ్రీ చిరంజీవి ధీరజ్ సనాతన ధర్మ ప్రాముఖ్యతపై ఉపన్యాసం ఇచ్చారు. ధర్మాన్ని రక్షిస్తే ధర్మమే మనను రక్షిస్తుందని 'ధర్మో రక్షతి రక్షితః' భావనను వివరించారు. ప్రతి హిందువు సనాతన ధర్మంలో నిలబడుతూ సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మద్ది యాది రెడ్డి, జిల్లా కార్యదర్శి చించోళీకర్ నాగరాజ్, విభాగ్ సత్సంగ్ ప్రముఖ్ రాచాల జనార్ధన్, పాలమూరు నగర అధ్యక్షులు రెబ్బ విఘ్నేష్ కాంత్, బజరంగ్ దళ్ గోరక్ష ప్రముఖ్ సందీప్, చిన్నచింతకుంట మండల అధ్యక్షులు ఏ. శ్రీనివాసులు, గ్రామ పెద్దలు శివయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతగిరిపై బోరింగ్ వేయిస్తామని సర్పంచ్ ఆంజనేయులు హామీ ఇచ్చారు. అలాగే విశ్వహిందూ పరిషత్ పాలమూరు జిల్లా తరపున రూ.1,01,116 విరాళంగా ఇస్తామని, ఏ. శ్రీనివాసులు రూ.51,111 విరాళం ప్రకటించారు. వచ్చే రథసప్తమి నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేసి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అందరూ సంకల్పం చేశారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ అన్ని విధాల సహకరిస్తుందని నేతలు తెలిపారు.

# అందరి దృష్టి ముగ్గురి పైనే

## -మున్సిపల్ ఎన్నికల్లో కీలకం కానున్న ముగ్గురు..

## -పేరు-పలుకుబడి-ఆర్థిక బలం ఉన్నవారు..

## -ఏ పార్టీలో చేరనున్నారో ప్రశ్నార్థకం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 25 (అఖండ భూమి న్యూస్) :** ఆర్మూర్, త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ నలుగురు అభ్యర్థులు గంగా మోహన్ చక్రు, అల్జాపూర్ మహేందర్, బదాం రాజ్ కుమార్ లు కీలకం కానున్నారు. ముగ్గురు పేరు పలుకుబడి, ఆర్థిక బలం ఉన్నవారు కావడంతో ఏ పార్టీలోకి వెళ్లిన ఆ పార్టీ బలపడుతుందని ఆర్మూర్ లో జోరుగా చర్చ జరుగుతోంది. గంగా మోహన్ (చక్రు) 2000 సంవత్సరంలో బిజెపి పార్టీ నుండి ఎంపీటీసీగా, 2009లో టిడిపి పార్టీ నుండి 15వ వార్డు కౌన్సిలర్ గా ఒకసారి, 2019లో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి రెండోసారి 15వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటారు. మాజీ లైన ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ తోనే నెట్టుకొస్తున్నారు. పార్టీ మారలేదు 15వ వార్డు బీసీ జనరల్ అనుకూలంగా రావడంతో కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు బిజెపిలో చేరుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.

**-అల్జాపూర్ మహేందర్ 25వ వార్డు..**

గత మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 25 వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేయడానికి ఆశపడ్డారు. బీసీ ఉమెన్ రిజర్వేషన్ రావడంతో వదిన అల్జాపూర్ రేవతిని బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో దింపి గెలుపుకు కీలక పాత్ర పోషించారు. అధికారంలో లేకున్నా పార్టీ బలోపేతం కోసం జీవన్ రెడ్డి తో కలిసి పనిచేశారు. ఇంతవరకు పార్టీ మారలేదు. ప్రస్తుతం 25వ వార్డు బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో బిజెపి పార్టీలో చేరి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్లు వార్డులో ప్రచారం జరుగుతుంది. 25వ వార్డు బిజెపి పార్టీకి అనుకూలంగా ఉంటుందని, వార్డు ప్రజలు బిజెపి నుండి పోటీ చేయాలని అల్జాపూర్ మహేందర్ పై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది.

**-బదాం రాజ్ కుమార్ 27వ వార్డు..**

గత మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు బిజెపి పార్టీ నుండి టికెట్ ఆశించారు. టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్(రెబల్) గా పోటీ చేసి ఒకే ఒక్క ఓటుతో గెలుపు వరించింది. ఏ పార్టీ సింబల్ లేకున్నా పలుకుబడితో గెలిచి అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో కొన్ని సంవత్సరాల పాటు కలిసి పనిచేసి ఆ తరువాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు 27వ వార్డుకు బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో సతీమణిని కౌన్సిలర్ గా నిలబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బిజెపి పార్టీలో చేరుతారని వార్డులో, పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. గతంలో బిజెపి పార్టీలో చేసిన అనుభవం ఉండడంతో బదాం రాజ్ కుమార్ కు బిజెపి పార్టీ నుండి టికెట్ కేటాయిస్తున్నట్లు బిజెపి వర్గాల్లో చర్చ జరుగుతుంది.

**ముగ్గురు కీలకం....**

గంగా మోహన్ (చక్రు), అల్జాపూర్ మహేందర్, బదాం రాజ్ కుమార్ లకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ప్రతినిధులు ఫోన్లు చేసి పార్టీల్లో ఆహ్వానిస్తున్నట్లు తెలిసింది. పేరు, పలుకుబడి, ఆర్థిక బలం ఉన్నవారు ఈ ముగ్గురు ఉద్దండులు ఏ పార్టీలోకి వెళ్లనున్నారో నని ఆర్మూర్ పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఈ ముగ్గురు కీలకం కానున్నారు. ఏ పార్టీ నుండి పోటీ చేసిన గెలిచే సత్తా ఉన్న నాయకులు.

# 27న మధ్వ నవమి వేడుకలు..



**కాకినాడ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆశీస్సులతో కమిటీ ఆధ్వర్యంలో ఈనెల27(మంగళవారం "శ్రీ మధ్వ నవమి" సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మధ్వసభ కమిటీ అధ్యక్షులు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కోపల్లె శేషగిరిరావు కార్యదర్శి రాచూరి శేషగిరిరావు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. శ్రీమద్వాచార్యులు బదిరికాశ్రమ ప్రవేశ సందర్భంగా ఆ పర్వదినాన్ని స్మరించుకుంటూ మధ్వ నవమి కార్యక్రమాన్ని అందరు సహకారంతో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు ఆరోజు ఉదయం ఉ7.గం.లకు చోల్లంగి శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో ఉన్న శ్రీ మధ్వాచార్యుల వారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పుష్పాలంకరణ జరుగుతుందన్నారు. అనంతరం ఉ 9. లకు కాకినాడ రామారావుపేట లో మధ్వసభ భవనము నుండి పురవీధులలో సర్వమూలగ్రంధములతో మధ్వాచార్యులు విగ్రహం ఊరేగింపు జరుగుతుందన్నారు. అనంతరం మధ్వాచార్యుల వారి విగ్రహమునకు మధు అభిషేకం, శ్రీ సుమధ్వవిజయ గ్రంధపారాయణం, ప్రవచనములు జరుగుతుందన్నారు. అనంతరంమ.12. లకు అలంకార బ్రహ్మణ సేవ, తీర్థప్రసాదాలు వితరణ జరుగుతుందనిమాధ్వులందరూ పాల్గొని గురువుల అనుగ్రహాన్ని పొందాల్సిన గా వారి విజ్ఞప్తి చేశారు. ఇతర సేవా కార్యక్రమాల వివరాలు వాట్సాప్ గ్రూపులో పొందుపరచడం జరిగిందన్నారు. ఇతర వివరాలకు కమిటీ కోశాధికారి వేముగంటి నరసింహారావు 9704253893 లో సంప్రదించాలని కోరారు.

# 26 జనవరి నాడు జీవహింస చేసిన - మద్యం అమ్మిన చర్యలు తప్పవు

-హెచ్చరించిన కమిషనర్ ఉమామహేశ్వరరావు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలో మటన్, చికెన్ సెంటర్, ఆర్డర్ మెస్ యజమానులు జీవహింస చేసిన, వైన్స్ యజమానులు మద్యం అమ్మకాలు జరిపిన మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని కమిషనర్ ఉమామహేశ్వరరావు ఆదివారం హెచ్చరించారు.